


# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 12-7-2025 పేజీలు: 18

### క్రైమ్ ప్రాపర్టీ గల్లంతు కేసులో

# అధికారిపై సస్పెన్షన్ వేటు..?






- క్రైమ్ ప్రాపర్టీ మిస్సింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న ఎంపీపీ అధికారి
- తప్పును కప్పిపుచ్చుకునేందుకు అనేక ప్రయత్నాలు
- వాహనాల మిస్సింగ్ కాలేదని ఎంపీపీ పోలీసులచే తప్పుడు ప్రకటన ?
- కొందరు బ్రోకర్లతో కల్పిత ప్రచారం
- స్పందించిన సిపి విచారణకు ఆదేశం
- నిజాలు తేలడంతో అధికారి పై సస్పెన్షన్ వేటు..!!
- సూర్య దినపత్రిక కథనానికి స్పందన
- సిబ్బంది అవినీతి పై కొనసాగుతున్న సీపీ పంజా

2వ పేజీలో

సూర్య ఎఫెక్ట్

### జిల్లాలో ఏపి లెజిస్లేచర్

# కమిటీ పర్యటన



- ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలాపాలపై అధికారులతో కమిటీ సమీక్ష
- ఛైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన కలెక్టరేట్ లో సమావేశం

**విశాఖపట్నం, జూలై 11, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణ, వాటి కార్యకలాపాలు, పనితీరు, అకౌంట్ల ఆడిటింగ్ పై పరిశీలనకు ఉభయ సభల సభ్యులతో ఏర్పాటైన లెజిస్లేచర్ కమిటీ జిల్లా పర్యటనను శుక్రవారం ప్రారంభించింది. ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న ఈ కమిటీ శుక్రవారం ఉదయం జిల్లాకు చేరుకొని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యింది. ఛైర్మన్ కూన రవికుమార్‌తో పాటు కమిటీలో సభ్యులుగా వున్న శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ ఐజాక్ బాషా, శాసనసభ్యులు నడికుదిటి ఈశ్వరరావు, ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు(బేబీ నాయన), (తరువాయి 7వ పేజీలో)




## పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి డోలా

6వ పేజీలో

# క్రైమ్ ప్రాపర్టీ గల్లంతు కేసులో అధికారి పై సస్పెన్షన్ వేటు..?

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

ఎంవిపి పోలీస్ స్టేషన్ క్రైమ్ కి సంబంధించి మిస్సింగ్ అయిన 17 వాహనాల విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంవిపి అధికారి పై సస్పెన్షన్ వేటు పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై ఇదివరకే సూర్య దినపత్రికలో ""క్రైం ప్రాపర్టీ గల్లంతు"" వార్తా కథనాన్ని ప్రచురించడం జరిగింది.అక్కడ జరిగిన వాస్తవాన్ని పూసగుచ్చినట్లు సూర్య దినపత్రిక తన కథనంలో వెల్లడించడం జరిగింది.అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు ఎంవీపీ స్టేషన్ అధికారి కొందరు బ్రోకర్లతో అసలు అక్కడ ఎటువంటి వాహనాలు మిస్సింగ్ కాలేదని ప్రచారం చేయించడం జరిగింది. అక్కడ పోయిన వాహనాలు 13 మాత్రమేనని ఆ బ్రోకర్లు కూడా తేల్చడం జరిగింది.

బ్రోకర్ తో పాటు ఎంవిపి పోలీసులు కూడా అదే వంత పాడారు.గాదిరాజు ప్యాలెస్ సమీప కాలేజ్ స్థలంలో ఉంచిన క్రైమ్ ప్రాపర్టీ లో 17 వాహనాలు మిస్సింగ్ అయినవి అని వస్తున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని ఆ వాహనాల 13 మాత్రమేనని అవి కొమ్మాదిలో గల పోలీస్ సిజింగ్ యాడ్ లో ఉన్నట్లు,ఆ వాహనాలు తిరిగి యధా స్థానంలో తెచ్చిపెట్టినట్లు ఎంవిపి పోలీసులే చెప్పినట్లు ప్రచారం చేశారు.అయితే ఈ సంఘటనకు సంబంధించి సూర్య దినపత్రికలో వచ్చిన కథను సిపి దృష్టికి వెళ్లడంతో ఆయన కూడా దీనిపై సీరియస్ గా స్పందించారు. ఒక కీలక అధికారిని విచారణ అధికారిగా నియమించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంవిపి ఏఎస్ఐ ను కాపాడేందుకు ఒకపక్క పోలీసులు, మరో పక్క బ్రోకర్లు చాలా ప్రయత్నాలు చేశారు.ఒకానొక దశలో విచారణ అధికారి పై కూడా ఎన్నో ఆరోపణలు వచ్చాయి.సదరు పోలీసు దొంగ పై విచారణ అధికారి సవతి ప్రేమ చూపిస్తూ ఈ కేసును నీరు గార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అతనిపై కూడా ఆరోపణలు వచ్చాయి.ఆ వాహనాలను మాయం చేసిన సదరు ఏ ఎస్ఐ రిటైర్మెంట్ దగ్గరలో ఉండటంతో అతనిపై సంబంధిత అధికారులు సవతి ప్రేమను చూపిస్తూ అతనిని ఈ కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం కూడా జరిగింది.

సిపి నేరుగా ఈ విషయంపై దృష్టి సారించి విచారణకు ఆదేశించినప్పటికీ కూడా ఈ కేసులో పురోగతి కనిపించడం లేదనే విమర్శలు కూడా వచ్చి పడ్డాయి.విధి నిర్వహణలో అలక్ష్యం వహించిన, అవినీతి అక్రమాలకు పాల్పడిన పోలీసు అధికారులపై సిపి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

ఈ 17 వాహనాల మిస్సింగ్ కేసు విషయంలో కూడా సిపి కఠిన చర్యలు తీసుకొని ఆదేశించినట్లు స్పష్టంగా తేలింది.ఈ మేరకు సిపి అంతర్గత విచారణకు ఎట్టకేలకు బాగోతం బట్టబయలైంది.

## అసలు ఏం జరిగిందంటే..!!

ఇక అసలు విషయానికి వస్తే 2023 డిసెంబర్ లో కొన్ని వాహనాలను అప్పటి ఎంవిపి క్రైమ్ ఎస్సై రామ్ దాస్ ఆధ్వర్యంలో పట్టుకుని సీజ్ చేయడం జరిగింది!!ఆయన పరిధిలో ఉన్న వాహనాలను గుర్తించి ఎంవిపి స్టేషన్ కి తీసుకురావడం కూడా జరిగింది.102 సిఆర్పిసి కింద ఈ వాహనాలు సీజ్ చేసినట్లు తెలుస్తోంది. పక్కాగా సర్కార్ రికార్డ్ ల్లో నమోదు చేసినట్లు తెలుస్తోంది!!అప్పటి సీజ్ చేసిన ఈ వాహనాలను స్టేషన్ సెల్లార్ లో ఉంచారు.అప్పటి రికార్డు ప్రకారం 17 వాహనాలుగా తేల్చారు.వాహనాలకు సంబంధించి ఇంజిన్ నంబర్లు, వెహికల్స్ నంబర్లు, చాసి నంబర్లు నమోదు చేసినట్లు తెలుస్తుంది.2023 నుంచి అక్కడే పోలీసుల సమక్షంలో ఆ వాహనాలను భద్రపరిచి ఉంచారు. అయితే లా అండ్ ఆర్డర్ , క్రైమ్ వాహనాలు ఎక్కువ అయిపోవడంతో. గాది రాజు ప్యాలెస్ సమీప ఖాళీ స్థలంలో లా అండ్ ఆర్డర్ పోలీసులు 17 వాహనాలు ఉంచడం జరిగింది. రెండు నెలలు క్రితం ఈ వాహనాలు బహిరంగ వేలం వేయాలనే సందర్భంలో ఈ వాహనాలు మిస్సింగ్ అయ్యాయి. అయితే ఈ ఘటనకు సంబంధించి

ఆ రోజే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి అధికారిక విచారణ చేపట్టలేదనే విమర్శలు వచ్చాయి. అయితే అనధికారికంగా విచారణ చేపట్టారనే విషయం తెలుస్తుంది. గాదిరాజు ప్యాలెస్ సమీప ఖాళీ స్థలంలో ఉన్న వాచ్మెన్ మాత్రం అక్కడ ఉన్న ఆ 17 వాహనాలు పోలీసులే తీసుకెళ్లారని చెప్పినట్లు సమాచారం.ఈ విషయం కూడా పోలీసులు తమ విచారణలో నమోదు చేయడం జరిగింది. రిటైర్మెంట్ దగ్గరలో ఉన్న లా అండ్ ఆర్డర్ పోలీస్ మరొక ఇద్దరు సహకారంతో ఈ వాహనాలను ఇక్కడి నుంచి తరలించినట్లు తెలియజేయడం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి వార్తా కథనాలు సూర్య దినపత్రికలో రావడంతో స్పందించిన ఖాకీ దొంగ ఆ వాహనాలు పోలేదు అవి మధురవాడ ప్రాంతంలోని కొమ్మాదిలో గల పోలీసు యార్డులో ఉన్నట్లు కొందరు బ్రోకర్ల ద్వారా ప్రచారం చేయించినట్లు తెలుస్తుంది. రెండు నెలల క్రితం మిస్సింగ్ అయిన వాహనాలు 17 కాదు అవి 13 మాత్రమేనని ఆ ఖాకీ దొంగ కొందరు బ్రోకర్లతో ప్రచారం చేయించుకున్నాడు. అయితే ఇటీవలే గాదిరాజ్ ప్యాలెస్ సమీప స్థలంలో మిస్సింగ్ అయినట్లు భావిస్తున్న వాహనాలలో 13 ని తీసుకొచ్చి పెట్టడం జరిగింది. మిస్సింగ్ అయిన చెబుతున్నట్లు వాహనాలు ఇవే ఎక్కడికి పోలేదు అంటూ ప్రచారం చేయించాడు. రిటైర్మెంట్ కు దగ్గర్లో ఉన్న లా అండ్ ఆర్డర్ పోలీసు వ్యవహార శైలిపై స్థానిక పోలీసులే గుసగుసలాడుకుంటున్నట్లు తెలుస్తోంది.అతని ప్రమేయం లేకుండా ఈ తతంగం జరగదని, మిస్సింగ్ అయిన వాహనాల విషయంలో అతని పాత్ర కీలకంగా ఉందని కొందరు పోలీసులే బాహటంగా చర్చించుకున్నారు.

## ఈ ఘటనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకపోవడం పై అనుమానాలు..?

రెండు నెలల క్రితం గాజరాజు ప్యాలెస్ సమీపంలో గల ఖాళీ స్థలంలో ఉంచిన 17 వాహనాలను బహిరంగ వేలం వేయాలని భావించిన సమయంలో అక్కడ వాహనాలు తనిఖీ చేసినప్పుడు ఆ పదిహేడు వాహనాలు కనిపించకపోవడంతో పోలీసు శాఖలో కలకలం రేగింది.ఆ 17 వాహనాలు ఏమైనట్లనే సందేహం వ్యక్తమయింది.అయితే అప్పుడే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు విచారణ చేసుకుంటే అసలు దొంగ ఎవరనేది తెలిసి ఉండేదని, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా తాత్సారం చేయడం వలన నిందితుడు తప్పించుకునే ప్రయత్నం చేయడానికి సహకరించారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ప్రజలు కూడా బాహటంగానే మాట్లాడుకున్నారు.ఈ విషయంలో ఉన్నది లా అండ్ ఆర్డర్ పోలీస్ అని అంతర్గతంగా పోలీసు విచారణలో తెలిసినప్పటికీ అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా మీన మేసాలు లెక్కిస్తున్నారని పలువురు విమర్శలు గుప్పించడం కూడా జరిగింది.ఆ పోలీస్ త్వరలో రిటైర్మెంట్ అవుతున్న నేపథ్యంలో అతనిని కాపాడేందుకు ఎంవిపి పోలీసులు తమ పరిధి మేరకు అన్ని విధాలుగా సహాయం చేస్తున్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇందులో కొందరు బ్రోకర్లు సహకారంతో ఇక్కడ ఎటువంటి అవకతవకలు జరగలేదంటూ,వాహనాలు పోలేదంటూ ప్రచారం చేయడం కోసమెరుపు. వాహనాలు కనిపించకుండా పోయిన సమయంలోనే పోలీసులు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని విమర్శలు పెద్ద ఎత్తున వెలువెత్తుతున్నాయి.

## మిస్సింగ్ అయిన 17 వాహనాల స్థానంలో 13 వాహనాలు ఎలా వచ్చాయి.. ?

జూన్ 16 అలాగే 19 తేదీలలో గాద రాజ్ ప్యాలెస్ సమీప ఖాళీ స్థలంలో ఉంచిన 17 వాహనాలు మిస్సింగ్ అయిన కేసులో సదరు ఆరోపణలు ఎదురుకుంటున్న పోలీసు దొంగ పదమూడు వాహనాలు తెచ్చి పెట్టినట్లు తెలుస్తోంది!!అయితే ఇక్కడ వాహనాలను కొమ్మాదిలో గల పోలీసు సీజ్ యార్డులో పెట్టడం జరిగిందని, ఈ వాహనాలపై ధూమారం రావడంతో తిరిగి అక్కడి నుంచి వాహనాలను ఇక్కడ తెచ్చిపెట్టడం జరిగిందని చెబుతుండడం పెద్ద విశేషం.అయితే పోయినవి 17 వాహనాలు అయితే తిరిగి తెచ్చి పెట్టినవి 13 వాహనాలు ఇక్కడే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పలువురు అంటున్నారు. అసలు పోయిన వాహనాల సంఖ్యకు సంబంధం లేకుండా తక్కువ సంఖ్యలో వాహనాలు తెచ్చిపెట్టి ఈ వాహనాలు లెక్క చూపించడం పై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఎంవిపి పోలీసులు కూడా వాహనాల పోలేదని ధ్రువీకరించి ప్రకటన చేయడం జరిగింది. అక్కడ మిస్సింగ్ అయినవి 13 వాహనాలు మాత్రమేనని ఆ వాహనాలు కొమ్మాది పోలీస్ యార్డులో ఉన్నావని అవి తీసుకువచ్చి పెట్టడం జరిగిందని పోలీస్ దొంగకు అనుకూలంగా వ్యవహరిస్తూ చెప్పడం జరిగింది. పూర్తిస్థాయిలో విచారణ చేస్తే అసలు విషయం ఏంటన్నది అందరికీ తెలుస్తుందని పలువురు పేర్కొనడం కూడా జరిగింది. అక్కడ పోయినవి 17 వాహనాలు అయితే 13 వాహనాలు అని ఎంవిపి పోలీసులు ఎలా దృవీకరించారని పలువురు ధ్వజమెత్తుతున్నారు. ఇక్కడ పోలీసుల తీరుపై కూడా మండిపడుతున్నారు. అలాగే సదరు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి కి అనుకూలంగా వ్యవహరించి అతనిని కాపాడేందుకు ప్రయత్నం చేసిన బ్రోకర్లపై కూడా కేసు నమోదు చేసి విచారణ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ఇంజన్ నంబర్లు, వెహికల్ నంబర్లు అన్నీ తేడానే? దీనిపై పూర్తి విచారణ చేయాలి..!!

మిస్సింగ్ అయిన 17 వాహనాలు స్థానంలో తీసుకువచ్చి పెట్టిన 13వ వాహనాలకు సంబంధించి వెహికల్ నంబర్లు అలాగే ఇంజన్ నెంబర్లు అదేవిధంగా చాసి నంబర్లలో తేడాలు ఉన్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేరే పాత వాహనాలకు కొత్త నంబర్లు తగిలించి ఇక్కడ తీసుకొచ్చి పెట్టారని ఆరోపణలు కూడా వచ్చి పడుతున్నాయి. 2023లో ఈ 17 వాహనాలు సీజ్ చేసిన సమయంలో ఆ వాహనాలు తాలూకు సంబంధించి వెహికల్ నంబర్లు, ఇంజిన్ నంబర్లు, చాసి నెంబర్లు నమోదు చేయడం జరిగింది. అప్పటి నమోదు చేసిన ఆ నంబర్లను కచ్చితంగా వెరిఫై చేస్తే నిజాలు నిగ్గు తేలే అవకాశాలున్నాయి. దీనిపై కూడా విచారణ అధికారి దృష్టి సారించకుండా ఏకపక్షంగా పోలుచుదొంగకు అనుకూలంగా విచారణ చేపట్టడం పట్ల పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. కైనటిక్, కావాసిక్ వాహనాలు దొరకకపోవడంతో 13 వాహనాలు లెక్క చూపించారనే ఆరోపణలు కూడా వచ్చి పడుతున్నాయి. ఇప్పుడు తీసుకువచ్చి పెట్టిన 13 వాహనాలు ఎక్కడివి ఎలా తెచ్చారు అనేదానిపై కూడా విచారణ చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అయితే విషయం సిపి వరకు వెళ్ళింది కాబట్టి ఆయన ఈ విషయంలో సీరియస్ గా స్పందించి తగిన చర్యలు తీసుకుంటారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి.

అందరూ అనుకున్నట్లుగానే విచారణలో ఏఎస్ఐ ఆరోపణలు నిజం కావడంతో అతనిని సస్పెండ్ చేసినట్లు తెలుస్తుంది.

## అంబటి ప్రమాణ స్వీకారంకు తరలి వెళ్లిన టీడీపీ నాయకులు



**గరుగుబిల్లి,జులై 11,మేజర్ న్యూస్:** కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు అంబటి రామకృష్ణ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి మండల పరిధిలోని ముఖ్య నాయ కులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.కురుపాం నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమా ణ స్వీకారం కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈమేరకు మార్కెట్ కమిటీ సభ్యులు అంబటి రామకృష్ణ ప్రమా ణ స్వీకారం కార్యక్రమానికి రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంతోష పురం గ్రామ పంచా యతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు(రాంబా బు),తోటపల్లి ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనువాసరావు, సంతోషపురం ఎంపీ టీసీ ప్రతినిధి యామల శ్రీనివాసరావు,తెలుగు దేశం పార్టీ నాయకులు గుంట్రెడ్డి శ్రీరాములునాయుడు,తదితర నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులుగా అంబటి రామకృష్ణ ప్రమాణస్వీకారం కార్యక్రమం అనం తరం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం



**నెల్లిమర్ల, జూలై 11, మేజర్ న్యూస్:** వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు శు క్రవారం బహుమతులు అందజేశారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరం కంటోన్మెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జిల్లా స్థాయి డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు ఈనెల 9న డైట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను శుక్రవారం కళాశాలలో అందజేశారు. డ్రాయింగ్ పోటీల్లో ఎం. గౌతమ్ (దేవాడ), పి. కార్తీక ( భోగాపురం మోడల్), ఎస్. గీతా మాధురి ( రామచంద్రపురం) వరసగా ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు సాధించారు. వ్యాసరచన పోటీల్లో వి. చరిష్మా (చీపురుపల్లి గురుకులం), జి. వర్షిత (భోగాపురం మోడల్), ఎం. కోమలి (కొండపాలేం) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి డైట్ ప్రిన్సిపాల్ కె. రామకృష్ణారావు, స్టాఫ్ సెక్రటరీ చిన్నం నాయుడు, అధ్యాపకుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## కూటమితోనే అభివృద్ధి



**రామభద్రపురం, జూలై 11 (మేజర్ న్యూస్):** మండలంలోని బూసాయవలస గ్రామం లో టీడీపీ మండల క్లస్టర్ ఇన్చార్జ్ గంట సాయికుమార్ ఆధ్వ ర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. టీడీపీతోనే అభివృద్ధి ముడిపడి ఉందని తెలిపారు. ఏడాదిలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేసిన ఘనత కూటమికే దక్కుతుందన్నారు. మరిన్ని పథకాలను, అభివృద్ధిని భవిష్యత్తులో చేయనున్నామన్నారు. ఇందుకు కూటమి ప్రభుత్వాని ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా 74వ పుట్టినరోజు వేడుకలు

### యలమంచిలి మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజుకు ఘన అభినందనలు



**అచ్చుతాపురం, జూలై 11, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు గారి 74వ పుట్టినరోజు వేడుకలు అచ్చుతాపురం మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల పార్టీ అధ్యక్షుడు దేశం శెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు లాలం రాంబాబు, నర్మల్ కుమార్, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సియద్రి బుజ్జి, పార్టీ సీనియర్ నాయకులు, ఎం.ఎస్. మహిళా అధ్యక్షులు రాజన చిట్టమ్మ, యూత్ అధ్యక్షులు కారుకుండీ గంగూలీ శ్రీను, ఉమ్మడి జగన్, బండారు రమణ పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. కన్నబాబు రాజు పుట్టినరోజు సందర్భంగా పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన ర్యాలీ

**దేవరాపల్లి, జూలై 11, మేజర్‌న్యూస్:** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. శారీరకంగా, మానసికంగాపూర్తి ఆరోగ్యంతో ఉన్నప్పుడే తల్లి కావడం మంచిదని వైద్యాధికారిణి ఈ. పూజ్యమేఘన తెలిపారు. ప్రణాళికాబద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య సరైన విరామం చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ ఎం. ఆనంద్, హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్, పీహెచ్‌ఎన్ అప్పల నరసమ్మ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు హెచ్చరిక

### - 2013 భూసేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని డిమాండ్



**అచ్యుతాపురం, జూలై 11, మేజర్‌న్యూస్:** అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు విస్తరణలో ఇండ్లు భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు హెచ్చరించారు. మండల కేంద్రం మునగపాక లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్వాసితుల 24 గంటల దీక్ష శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనకాపల్లి- అచ్యుతాపురం రోడ్డు విస్తరణలో ఇల్లు భూములు కోల్పోతున్న బాధితులకు నగదు రూపంలో నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు మాట మార్చి టి డి ఆర్ బాండ్లు తెరపైకి తీసుకురావడం నిర్వాసితులను దగా చేయడమే అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో టిడిఆర్ బాండ్లు నిరుపయోగమే తప్ప ఉపయోగం ఉండదన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు అండగా ఉంటామని చెప్పిన కూటమి నాయకులు నేడు మాట మార్చి మసిపూసి మారేడు కాయ చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధికి మేము ఏనాడూ ఆటంకం కాదని అదే అభివృద్ధి పేరుతో నిర్వాసితులకు అన్యాయం జరిగితే సిపిఎం చూస్తూ ఊరుకోదని మండిపడ్డారు. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శంకరరావు, గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ నిర్వాసితులకు నగదు రూపంలో పరిహారం చెల్లించకపోవడం వలన చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు తిరుగుబాటు చేస్తే ప్రభుత్వాలు దిగిరావాలన్నారు. నల్ల బెల్లం ఉద్యమం, గుంతల రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ఎస్సీ జడ్ భూములు కోల్పోతున్న సమయంలో బాధితుల పక్షాన ఆనాడు సిపిఎం పార్టీ ముందుండి పోరాడి తమ డిమాండ్లుసాధించుకున్న విషయం గుర్తు చేశారు. నిర్వాసిత సంఘ కన్వీనర్ ఆర్ రాము మాట్లాడుతూ అనకాపల్లి అచ్చుతాపురం-అచ్చుతాపురం గుంత ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నేడు అధికారంలోకి రాగానే ఈ ప్రాంత సమస్యలను విస్మరించారన్నారు. ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నగదుతో పాటుగా ఇళ్ల స్థలాలు ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, నిర్వాసితులు కర్రీ అప్పారావు, ఎస్ బ్రహ్మాజీ, కాండ్రేగుల రామ సదాశివరావు, సెరగడం కన్నమనాయుడు, బుద్ధ రంగారావు, కూండ్రపు సోము నాయుడు, బొడ్డేడ రామ్ కుమార్, టెక్కలి జగ్గారావు, కాండ్రేగుల బాబురావు, కడారి అప్పారావు, మారిశెట్టి వెంకట అప్పారావు, ఆడారి రామకృష్ణ, కాండ్రేగుల ఆది బాబు, కే సత్యనారాయణ, ఎన్ వి ఎస్ నారాయణ, దాడి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కుటుంబమే దేశానికి సౌభాగ్యం



**పరవాడ ,జూలై 11, మేజర్‌న్యూస్:** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్ జయశ్రీ కరిష్మా ఆధ్వర్యంలో రాలి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కరిష్మా మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సంతానం కోసం బిడ్డకు బిడ్డకు కనీసం మూడు సంవత్సరాల ఎడమ ఉండే విధంగా ప్రణాళిక వేసుకోవాలని బాల్యవివాహాలు చేసుకోవడం వలన అనారోగ్యకరమైన పిల్లలు జన్మిస్తారనీ అన్నారు. ఆడపిల్లలు యుక్త వయస్సు వచ్చిన తర్వాతే వివాహం చేసుకోవాలి. ప్రతి గర్భిణీ స్త్రీ మంచి పోషకహారం తీసుకోవడం వలన కాన్పు సమయంలో తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని దంపతులు అందరూ కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కలిగి ఉండాలని చిన్న కుటుంబమే దేశానికి సౌభాగ్యం అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. హారిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.ఎస్. సాయిరాం. పీ.హెచ్.ఎన్ జానకిరామన్ హెల్త్ సూపర్వైజర్స్ ఎం.ఎస్. ప్రసాద్ కుమార్, పి. వి.రత్నం, స్టాఫ్ నర్స్ చైతన్య, ఫార్మాసిస్ట్ విజయ కుమారి ఎల్.టి.అన్నపూర్ణేశ్వరి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణ ప్రదర్శనను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, జూలై 11, మేజర్ న్యూస్:**

నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ ఆధునిక యాంత్రీకరణ ప్రదర్శనను శుక్రవారం గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన వ్యవసాయ యంత్రాలను పరిశీలించారు. మినీ ట్రాక్టర్‌ను స్వయంగా నడిపి, దాని పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రైతులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న యంత్రపరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయానికి అందరూ ప్రాధాన్యత ఇవ్వాలని, వచ్చే ఏడాదికి నర్సీపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ప్రథమ స్థానానికి తీసుకెళ్లే లక్ష్యంతో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు తాము చూసిన యంత్రాల్లో అవసరమైనవాటిని ఎంపిక చేసుకోవచ్చని, వీటిపై రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే రూ.2 లక్షలు చెల్లిస్తే రూ.10 లక్షల విలువ చేసే పురుగుమందు స్ప్రే డ్రోన్లు మండలానికి రెండు చొప్పున ఆసక్తిగల రైతులు వీటిని తీసుకుంటే ఉపాధితో పాటు సాగులో కూడా ఆధునీకరణ సాధ్యమవుతుందని అన్నారు. ఈ యంత్రాల వలన కూలీల కొరత అధిగమించబడుతుంది, తక్కువ సమయంలో ఎక్కువ పని పూర్తవడం వల్ల సమయంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు. వ్యవసాయంలో పూర్వ వైభవాన్ని తీసుకురావాలంటే ఈ యంత్రాలను వినియోగించి సాగు చేయాలని ఆయన పేర్కొన్నారు. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈజీ మనీపై ఆసక్తి చూపుతున్న యువతలో మార్పు అవసరం ఉందని, ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన 348 మందిలో కేవలం 70 మంది మాత్రమే ఉద్యోగాల్లో చేరారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని పూర్వం మాదిరిగానే గౌరవపూర్వకంగా కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. అరటి పళ్ళు మగ్గే విధంగా ప్రత్యేక స్టోరేజ్ ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా గైరంపేటకు చెందిన యువకుడు శివ గణేష్ ఐదెకరాలలో అరటి, పామాయిలు తోటను ఆదర్శంగా సాగుచేస్తుండడంతో అతడిని స్పీకర్ ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు యంత్రాల కొనుగోలుకు అవసరమైతే బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు తాను సహకరిస్తానని చెప్పారు. వచ్చే సంవత్సరానికి నర్సీపట్నం నియోజకవర్గం వ్యవసాయంలో మొదటి స్థానంలో ఉండాలని అన్నారు.



వ్యవసాయ శాఖ అధికారులు యంత్రాల పనితీరును ఎల్ఈడి స్క్రీన్ ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, వైస్ చైర్మన్ కన్నయ్య నాయుడు, జడ్పిటిసి సుకల రమణమ్మ, శాస్త్రవేత్త జగన్నాథరావు, ఆర్డీవో వివి రమణ, తాసిల్దార్ ఎల్ రామారావు జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్య చంద్ర, వ్యవసాయ శాఖ, రైతుసాధికార సంస్థ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, నాలుగు మండలాల టిడిపి పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి: తెంటు



బాడంగి, జూలై 11, మేజర్ న్యూస్: అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం ముఖ్యంగా పల్లె బంగారం తదితర పథకాల ద్వారా గ్రామాలన్నీ అభివృద్ధి చెందాయి అని బొబ్బిలి బుడా చైర్మన్,మాజీ శాసనసభ్యులు తెంటు లక్ష్ము నాయుడు అన్నారు శుక్రవారం ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మల్లంపేట గ్రామంలో గ్రామ ప్రజా ప్రతినిధులు టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో రాష్ట్రంలో అమలు చేసినటువంటి పింఛన్లు పెంపు, అర్హులైన వారందరికీ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, నూతన విద్యా విధానం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్ పంపిణీ, ఆగస్టు నుండి మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం, తదితర సంక్షేమ పథకాలను అమలు చేశారని పల్లెల్లో సిసి రోడ్లు నూతన కాలువలు నిర్మాణం, తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ప్రజలకు తెలియపరుస్తూ వాటి కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవి బాబు గ్రామ సర్పంచు వంగపండు పద్మావతి, మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు గ్రామ ప్రజలు మండల నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గంధభరితంగా రామభద్రపురం కూరగాయల మార్కెట్



రామభద్రపురం, జూలై 11 ( మేజర్ న్యూస్): మండల కేంద్రంలో ఉన్న కూరగాయల మార్కెట్ దుర్గంధభరితంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు బయటకు వెళ్లకపోవడంతో దోమలు చేరి దుర్వాసన వస్తోంది. అలాగే మార్కెట్ చుట్టూ కుళ్లిపోయిన కూరగాయలు వేయడంతో అపారిశుధ్యం రాజ్యమేలుతోంది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లక్షల రూపాయల ఆదాయం వస్తున్న ఈ మార్కెట్కు ఈ అపారిశుధ్యం సమస్య ఎన్నో రోజుల నుంచి వెంటాడుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మార్కెట్లో ఈ అ పారిశుధ్యం నిర్మూలించాలని పలువురు కోరుతున్నారు.

## అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు



చీపురుపల్లి జూలై 11 మేజర్ న్యూస్: రైతులకు ఎరువులను ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే అటువంటి దుకాణాలపై చర్యలు తప్పవని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ ఎస్ సూర్యకుమారి సంబంధిత వర్తకులకు స్పష్టం చేశారు. పట్టణ పరిధిలోని రెండు ఎరువుల దుకాణాలను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాలల్లో ఉన్న నిల్వలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి ఎటువంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని వ్యాపారులకు సూచించారు. రైతులకు అమ్మకం చేసే ఎరువులకు సంబంధించి బిల్లులను తక్షణమే ఇవ్వాలని ఆమె తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎమ్మార్పీ ధరల ప్రకారమే ఎరువులను అమ్మాలని, అధిక ధరలకు ఎరువులను అమ్మ చూపుతున్నట్లు ఫిర్యాదులు అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. పరిశీలనలో ఏఈఓ వాసు పాల్గొన్నారు.




## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం క్రైమ్, జూలై 11, మేజర్ న్యూస్: జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూలై 11న జిల్లా పోలీసు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ – పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## ఎస్సై తారకేశ్వరరావు ఆధ్వర్యంలో బాడంగి మెయిన్ రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు



బాడంగి, జూలై 11 (మేజర్ న్యూస్): రాజాం – రామభద్రపురం మార్గంలో ప్రముఖ రవాణా మార్గంగా నిలిచిన బాడంగి మెయిన్ రోడ్డుపై ఏర్పడిన గుంతలు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించాయి. ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఈ గుంతలో నీరు నిలిచిపోయి, వాహనదారులు, పాదచారులు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు.ఈ పరిస్థితిని గమనించిన స్థానిక ఎస్ఐ జె. తారకేశ్వరరావు తన నేతృత్వంలో పోలీసుల బృందంతో కలిసి తాత్కాలికంగా గుంతలను స్టోన్ క్రషర్ బుగ్గి తో పూడ్చి రోడ్డును ఉపయోగించదగ్గ రీతిలో మార్చారు. బాడంగి ఎస్సై తారకేశ్వరరావు దగ్గరుండి రహదారి తాత్కాలిక మరమ్మత్తులు చేయించడం పట్ల ప్రజలు, వాహనదారులు, మండలంలోనిప్రజాప్రతినిధులుఅభినందించారు.పోలీసుల చొరవకు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం



విజయనగరం టౌన్, జూలై 11, మేజర్ న్యూస్: ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పెదమజ్జి సత్యనారాయణ, యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి. భానుమూర్తి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. 74వ ఆవిర్భావ దినోత్సవాన్ని కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంప్లాయిస్ యూనియన్ కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడుతూకార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి. రవికుమార్, డిపో కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి సిహెచ్ పి పట్నాయక్, ఏఐటియుసి నాయకులు రంగరాజు , జిల్లా అవుట్సోర్సింగ్ ఉద్యోగుల కార్యదర్శి ఏ అశోక్ తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## బొబ్బిలి గ్రోత్ సెంటర్లో పరిశ్రమలు పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేయాలి



బొబ్బిలి, జూలై 11: మేజర్ న్యూస్: విజయనగరం జిల్లా బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయం లో పియుసి సమీక్ష సమావేశం లో కూన రవికుమార్ అధ్యక్షతన ఎమ్మెల్యే బేబినాయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా ప్రభుత్వరంగ సంస్థల వార్షిక నివేదికలు, కార్యకలాపాలను గురించి సమీక్షించడం జరిగింది. విశాఖపట్టణం మెట్రో పాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు తెలిపారు.ఈ మేరకు ఏపీ మెడ్ టెక్ జోన్ లిమిటెడ్, ఏపిఐఐసి ఏపీ టూరిజమ్,శ్రీకాకుళం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్,గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ లిమిటెడ్ తదితర అంశాలపై చర్చించారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ విశాఖ సిటీ నుంచి భోగాపురం విమానాశ్రయానికి వెళ్లే మార్గాన్ని విస్తరింపజేసి ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూడాలని సూచించారు.అలాగే విశాఖ మెట్రోపాలిటన్(విఎమ్ఆర్డిఎ)కి అనుబంధంగా విజయనగరం లో ఉన్న ప్రాంతాల అనుసంధానం చేయాలని కోరారు.ఏపిపిఐఐసి గ్రోత్ సెంటర్ అభివృద్ధిపై పలు సూచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు.

## జనాభా సమతుల్యతతోనే అభివృద్ధి




బొబ్బిలి, జూలై 11, మేజర్ న్యూస్: జనాభా సమతుల్యత తోనే అభివృద్ధి సాధ్యమని రోటరీ జిల్లా చైర్ జె సి రాజు అన్నారు. ప్రపంచ జనాభాదినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో రోటరీ కార్యదర్శి శివ కాంత్ ఆధ్వర్యంలో అవగాహన ...ర్యాలీ నిర్వహించటమైనది. ఈ అవగాహన కార్యక్రమంలో జె సి రాజు మాట్లాడుతూజనాభా అవసరమే కానీ పరిధికి మించిన జనాబావుంటే అభివృద్ధి జరగటం కష్టమవుతుందన్నారు.ఎన్నో విషయాల్లో ముఖ్యంగా ఉపాధి, ఆరోగ్య, విద్యా సంబంధిత అంశాల్లో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు.ప్రకృతి వనరులు కూడా అందరికి సరిపోవని జనాభా పెరిగితే వచ్చే సమస్యలను ప్రతివారు అవగాహన కలిగివుండాలని అన్నారు.జనాభా పెరుగుదల నేరాల రేటు పెరుగుటకు కారణం అవుతుందన్నారు కుటుంబం కోసమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం కుడా కుటుంబ నియంత్రణ పై అవగాహన అవసరం అన్నారు.కార్యక్రమంలో రోటరీ పూర్వ అధ్యక్షులు సింద్రి శ్రీనివాసన్ అధ్యాపకులు రాముల అప్పుడు ,విద్యార్థులు పాల్గొన్నారు.




## పిఎసిఎస్ చైర్మన్‌లను నియమించిన రాష్ట్ర కూటమి ప్రభుత్వం

### వేములపూడి పిఎసిఎస్ చైర్మన్‌గా బొలెం రాంప్రసాద్



**నర్సీపట్నం, జూలై 11, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే పిఎసిఎస్ కు చైర్మన్ లను కూటమి ప్రభుత్వం నియమించింది. నర్సీపట్నం నియోజకవర్గం నకు సంబంధించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు తమ నాయకులకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల చైర్మన్ లను గా అవకాశం కల్పించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో నియమించబడిన చైర్మన్లు వివరాలులు ను కో ఆపరేటివ్ కమిషనర్ చైర్మన్ లు డైరెక్టర్ల వివరాలను విడుదల చేశారు. వేములపూడి చైర్మన్ గా బొలెం రాంప్రసాద్.. నర్సీపట్నం రుత్తల కృష్ణ. చెట్టుపల్లి అప్పికొండి రాజారావు. శృంగవరం సింగంపల్లి సన్యాసి దేవుడు. నాతవరం ఆపిరెడ్డి మహాలక్ష్మి. పీకే గూడెం అంకంరెడ్డి సన్యాసయ్య. మాకవరపాలెం సిరంరెడ్డి వెంకట నాగ చినబాబు. . చీడి గుమ్మల కామిరెడ్డి శ్రీరామ్మూర్తి. చోద్యం చిటికెల సాంబమూర్తి లను నియమించినట్లు కోపరేటివ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు అందరికీ త్వరలోనే నియామక ఉత్తర్వు కాపీలు అందజేస్తున్నట్లు తెలిపారు. వీరితోపాటు ప్రతి సొసైటీ కి ఇద్దరు డైరెక్టర్లు చొప్పున నియమించారు. వీరు ఎప్పుడు ఎలక్షన్ లు వస్తే అప్పటివరకు సొసైటీలలో పదవీకాలంలో ఉంటారని తెలిపారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ ప్రజలకు అర్థమైంది

- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్
- యువ నాయకులు కృష్ణ చైతన్య
- ఘనంగా వైఎస్ఆర్సిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం



నరసన్నపేట జూలై 11 మేజర్ న్యూస్ : చంద్రబాబు తన మార్కు ష్యూరిటీ మోసాలతో ప్రజలను దారుణంగా వంచిస్తున్నారని టీడీపీకి ప్రజలే గ్యారంటీగా తగిన బుద్ధి చెబుతారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘాటుగా విమర్శించారు. నర్సన్నపేట నియోజకవర్గంలోని ప్రైవేట్ కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆసక్తికరంగా జరిగింది. ఈ సమావేశానికి యువ నాయకుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అధ్యక్షత వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం, జిల్లా పరిశీలకులు, ఎమ్మెల్సీ కుంబా రవిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ "చంద్రబాబు తన హయాంలో గ్యారంటీ మోసాలు, ష్యూరిటీ పేరుతో పేద ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారని, ఇలాంటివి మళ్లీ జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో జగనన్న పాలనతో పోల్చి చూస్తే సంక్షేమ పథకాలతో ప్రజలు ఎక్కడ సంతృప్తి వ్యక్తం చేయడం లేదన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికీ ఆర్థిక స్థిరత్వం తీసుకువచ్చేలా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చక్కటి పాలన అందించగా, సూపర్ సిక్స్ సూపర్ సెవెన్ మోసాలతో టిడిపి ప్రభుత్వం ప్రజలను వంచించిందని తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కుంబా రవిబాబు మాట్లాడుతూ, ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతుగా నిలుస్తారని, చంద్రబాబు చేసిన అవినీతి, మోసాలను మరిచిపోలేరని అన్నారు. ఇప్పటికే తాము ఏం కోల్పోయామా ప్రజలు స్పష్టంగా తెలుసుకోగలుగుతున్నారని వివరించారు. అనంతరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో నేతలు ప్రత్యేకంగా సమావేశమై రాబోయే దశల్లో పార్టీ బలోపేతంపై కార్యాచరణను రూపొందించారు. కేడర్ అంతా ఒక్కటిగా ఉంటేనే మరోసారి జగనన్నను ప్రజా శ్రేయస్సు కోసం నిలుపుకోగలమని నేతలు పునరుద్ఘాటించారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో నరసన్నపేట నియోజకవర్గ యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ బాబు మోసపూరిత పాలన ప్రజలకు అర్థమైందని, జగన్ పై కక్షపూరిత వ్యవహారంతో జనాల మధ్యకు రాకుండా ఆంక్షల విధించి, ప్రజా అభిమానాన్ని కానరాకుండా చేసేందుకు బాబు చేస్తున్న కుట్ర, ప్రజలు గమనించారని, సాక్షి మీడియా ప్రచారాలను నిలిపివేయడం ద్వారా టిడిపి కూటమి పలాయనత్వం ప్రజలకు అర్థమైంది అన్నారు. వైసీపీ నియోజకవర్గ కార్యకర్తలు సోషల్ మీడియాను ఉపయోగించుకుని ప్రభుత్వంపై పోరాటం చేయాలన్నారు. అధికారం కోల్పోయే ఏడాదైనా కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గలేదని, ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా నరసన్నపేట వైసీపీ కార్యకర్తలు నాయకులు ఉరకలు వేస్తూ ముందుకు సాగుతున్నారని, కూటమి ప్రభుత్వ పతనానికి మీ ఉత్సాహమే తార్కాణం అని అన్నారు. తప్పులు ఎవరు చేసినా ఎత్తిచూపాలని, కృష్ణ చైతన్య తప్పు చేసిన ప్రశ్నించాలని, నియోజకవర్గంలో కులాలకు మతాలకు వైసీపీలో తోవలేదని నాయకులు కార్యకర్తలు ప్రజలు అందరూ సమానమేనని, జగన్మోహన్ రెడ్డి ఒక్కరే మనకు అధిష్టానం, జగనన్న పిలుపుతో జనంలోని ఉరికేందుకు మనమందరము సిద్ధంగా ఉండాలని, నియోజకవర్గంలో దాసన్న పేరు ప్రతిష్టలు నిలబెట్టేందుకు కృషి చేయాలని, ఈ సమావేశానికి హాజరైన అందరికీ కృతజ్ఞతలు, తమ్మినేని సీతారాం, కుంభ రవికుమార్ కు ప్రత్యేక నమస్కారాలు తెలియజేసిన ధర్మాన్న కృష్ణ చైతన్య ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కలిగి ఉండాలి




**శ్రీకాకుళం, జూలై 11, మేజర్‌న్యూస్:** ప్రజలు కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా? కె. అనిత అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు శుక్రవారం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతీ సంవత్సరం జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంకున్నటాలు ఆమె తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ఇచ్చిన నినాదం "మహిళలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే గర్భధారణ గురించి ఆలోచించాలి" అని అన్నారు. చిన్న కుటుంబాలు వున్ననాడే దేశం పురోభివృద్ధి చెందుతుందని, దీనికి ప్రజలు పూర్తిగా సహకరించి చిన్న కుటుంబాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుందామన్నారు. జనాభాపరంగా మన దేశం చైనాను అధిగమించిందని ఆమె అన్నారు. 2001-2011 గణాంకాల ప్రకారం 11.10గా తగ్గినదన్నారు. 2011 నుండి 2021కు జనన రేటు 6 శాతంకు తగ్గినదన్నారు. దీనికి గల కారణం కుటుంబ నియంత్రణ పట్ల కుటుంబ సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలలో పూర్తిగా అవగాహన కలిగినదని మనము భావించవచ్చునన్నారు. ప్రపంచ జనాభా దినత్సవం సందర్భంగా "మహిళలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే గర్భధారణ గురించి ఆలోచించాలి" అనే నినాదంతో ముందుకు వెళ్ళేందుకు కొన్ని ముఖ్యమైన అంశములతో మరింత శ్రద్ధ చూపి ప్రజారోగ్యం మరింత మెరుగు పరిచేందుకు ప్రభుత్వం విధివిధానాలు, ప్రణాళికలు రూపొందించడం జరిగినదన్నారు. కాన్పుల మధ్య, ఎడం కొరకు, మొదటి కాన్పుకు కాస్త ఆలస్యం చేసేందుకు వీటి ఆవశ్యకత ఎంతైనా ఉన్నదన్నారు. ఇప్పుడు ఇప్పుడు మనకి అందుబాటులో సురక్షితమైన, సులభతరమైన కుటుంబ నియంత్రణకు తాత్కాలిక సాధనములు అందుబాటులో ఉన్నాయి అన్నారు. కాపర్ టి, తాత్కాలిక గర్భనిరోధక సూదిమందు మాత్రలు మరియు నిరోద్ అందుబాటులో ఉన్నాయన్నారు. పూర్తి వివరంలు, సేవలుకై గ్రామాలలో ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి కుటుంబ సమగ్ర ఆరోగ్య అభివృద్ధికి తోడ్పడగలరని ఆమె అన్నారు. వివాహ వయస్సు పెంచుట, కాన్పుల మధ్య తగినంత వ్యవధి ఉండేటట్లు చేయడం, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులపై అవగాహన కల్పించడం, నిరోద్ లు ఏ సమయలోనైనా వాడవచ్చు,హెచ్ ఐ వి వంటి అంటు వ్యాధునుండి కాపాడుతుందన్నారు. అంతర ఇంజక్షన్ మూడు నెలలకు ఒక ఇంజక్షన్ మాత్రమే ప్రసవం అయిన ఆరువారాల నుండి వేయించుకోవచ్చునని అన్నారు. గర్భనిరోధక మాత్రలు (ఛాయా) మొదటి మూడు నెలలు వారానికి రెండు, ఆ తరువాత వారానికి ఒకటి చొప్పున వేసుకోవాలన్నారు. ప్రసవానంతర (పి.పి.ఐ.యు.సి.డి) ప్రసవం అయిన వెంటనే 48 గంటలలోపు వేయించుకోవచ్చు కోవాలన్నారు. అత్యవసర గర్భనిరోధక మాత్రలు, అసురక్షిత సంభోగం జరిగిన 72 గంటలలోపు ఒక మాత్ర వేసుకోవాలన్నారు.గర్భనిరోధక మాత్రలు (మాల-ఎన్) నెలసరి అయిన 5వ రోజు నుండి తప్పకుండా ప్రతి రోజు వేసుకోవాలని ఆమె అన్నారు. సరాసరి పెండ్లి వయస్సు పురుషులకు 25 సంవత్సరాలు, స్త్రీలకు 21 సంవత్సరాలు ఉన్నప్పటికి పురుషులలో 16.2% వివాహములు 21 సంవత్సరాల లోపు, స్త్రీలలో 31.5% వివాహములు 18సంవత్సరాల లోపు జరుగుచున్నాయన్నారు. కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు కేవలం స్త్రీలకే పరిమితం కాకుండా, మగవారు కూడా స్త్రీలతో సహకరించడం వలన కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు అధికమించుటలో ముందుండి మగవారు కూడా వ్యాసెక్టమి ఆపరేషన్లు చేసుకొనుటలోను భార్య గర్భం దాల్చినప్పటినుంచి ప్రసవించినంతవరకు ఆమెకు అన్ని విధాలుగా తోడు, సహకారం అందించుట వలన తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉన్నదన్నారు. రాష్ట్రప్రభుత్వం కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు పటిష్టంగా అమలుచేస్తూ ఎప్పటికప్పుడు లక్ష్యసాధన చేస్తూ దేశంలోనే మెరుగైన పునరుత్పత్తి రేటును సాధించగలిగామని అన్నారు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి ఏడు రోడ్ల వరకు వివిధ కళాశాల, ఆశా వర్కర్స్, వైద్య మరియు ఆరోగ్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ?ఈ కార్యక్రమంలో డెమో అధికారి డి ఐ ఓ డా.రామదాసు,ఎస్ ఓ రామ నాగేశ్వరావు, యం.వెంకటేశ్వర రావు, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. విజయలక్ష్మి, మంత్రి వెంకటస్వామి, ఆశా వర్కర్స్, కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమక్షంలోనే సుజల స్రవంతి ప్రాజెక్టు భూములు సర్వే

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి



**కశింకోట, జూలై 11, మేజర్‌న్యూస్:** సుజల స్రవంతి ప్రాజెక్ట్ భూముల సర్వే రైతుల సమక్షంలోనే జరుగుతుందని సుజల స్రవంతి ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి తెలిపారు.ఉగ్గిని పాలెం రెవిన్యూ పరిధిలో రైతులు భూములు సర్వే జరిగి భూసేకరణలో బాగంగా భూమికి రేటు నిర్ణయించే కార్యక్రమం ఉగ్గినిపాలెం సచివాలయంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుజల స్రవంతి ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి అధికారులు ఆధ్వర్యంలో మీటింగ్ జరిగింది.ఈ సందర్భంగా సంబంధిత అధికారులు రైతులతో మాట్లాడుతూ ఎకరా మార్కెట్ రేట్ ప్రకారం 45 లక్షల వరకు అంచనా ఉంది. దీనికి రెండున్నర రెట్లు రైతులకు అందేటట్లు కృషి చేస్తాన్నారు. రైతులు మాత్రం మూడు రెట్లు అందేలా చూడాలని కోరారు. పై అధికారుల దృష్టికి ఈ విషయం తెలియజేస్తామన్నారు.రైతుల సమక్షంలో సర్వే జరిపి బోర్డర్ నిర్ణయించి రైతు దగ్గర సంతకాలు తీసుకుని మరలా అధికారులు రైతు సమక్షంలో మీటింగ్ జరిపిన తర్వాత మాత్రమే భూ సేకరణ జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణ మూర్తి,ఉగ్గిని పాలెం సర్పంచ్ కలగ గున్నయ్య నాయుడు టీడీపీ మండల ఉపాధ్యక్షులు కలగా సోమేశ్వరరావు, కూటమి నాయకులు కలగా గోవింద్, కలగా పార్వతి , పరవాడ పాలెం సర్పంచ్ బలిజి ముసిలినాయుడు, మంగ, ఉప సర్పంచ్ గొంతిని ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం

- P4 విధానంలో అందరూ భాగస్వాములు అవ్వాలని విజ్ఞప్తి

- జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి



విశాఖపట్నం, జూలై 11: రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని రూపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం, సచివాలయ గ్రామ వాలంటీర్ల శాఖామాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో P4 కార్యాచరణ పై ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. P4 విధానం విజయవంతం చేయడానికి చేపడుతున్న కార్యాచరణ మరియు ఇతర అంశాలపై విశాఖ పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ మరియు విశాఖ వెస్ట్ శాసనసభ్యులు నాయుడు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జిల్లా అధికారులతో చర్చించి సూచనలు సలహాలు మంత్రి తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం పూర్తిగా తొలగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. విశాఖ జిల్లాలో 73,452 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి సూచనలు మేరకు స్వర్ణాఆంధ్ర ఏ 2047 P4 కార్యక్రమం రాష్ట్రంలో చేపట్టడం జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ - P4 (పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్ట్ నర్ షిప్) ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబములను మరియొక సారి పునః పరిశీలన కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది ద్వారా మార్పు చేర్పులు జులై 15 నుండి 28 జులై లోపల చేయించి ఫైనల్ లిస్ట్ ను తయారు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఫైనల్ లిస్టులో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. రూట్స్ యాప్ ద్వారా వివరములు సేకరించి, ఈ కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకుని వెళ్లి దిగ్విజయం చేయవలసినదిగా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్గదర్శుల సహాయ సహకారాలతో బంగారు కుటుంబాలను పైకి తీసుకుని రావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి బంగారు కుటుంబాలకు తోడ్పాటు అందించేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారన్నారు. ఇన్చార్జి మంత్రివర్యులు అధ్యక్షులుగా, పార్లమెంటు సభ్యులు ఉపాధ్యక్షులుగా జిల్లా కమిటీ పనిచేస్తున్నట్లుగా కలెక్టర్ మంత్రికి వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో భీమిలి ఆర్డిఓ సంగీత్ మహదుర్, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు పత్రాలతో మధురవాడలో భూకబ్జా



**మధురవాడ, జూలై 11, మేజర్‌న్యూస్:** మధురవాడ పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు అయింది. తప్పుడు పత్రాలతో భూ కబ్జా చేశారని అమలాపురం కోనసీమ జిల్లాకు చెందిన ప్రకాష్ రావు 72 అనే వ్యక్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విచారణలో భాగంగా 1983 సంవత్సరంలో మధురవాడ రేవలపాలెం గ్రామంలో బ్యాంక్ ఆఫీసర్స్ హౌసింగ్ కాలనీ లేఔట్ నందు ప్లాట్ నెంబర్ 4లో 300 గజాలు కొనుక్కోవడం అయింది అప్పటినుండి ఆ స్థలం ఆయన ఆధీనంలోనే ఉంది. అయితే. తేదీ 28.06.2025. కొంతమంది వ్యక్తులు బేవరా అనిల్ కుమార్, బే వరవెంకటేష్. పాగోటి దిలీప్ కుమార్. కొంతమంది వ్యక్తులు జెసిబి లారీలు తెచ్చి ఇది ఫిర్యాదుదారుని యొక్క స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి జెసిబి సహాయంతో ప్లాట్ ను చదివి చేసి చుట్టుపక్కల మరికొన్ని ప్లాట్లు కూడా చదును చేసి చుట్టూ గోడ కట్టడానికి ప్రయత్నించగా . స్థలం యొక్క యజమాని అడుగుగా అతనిని భయభ్రాంతులకు గురి చేశారు. స్థలం యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీఎం పాలెం పోలీస్ కొన్ని సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు ఈ ముగ్గురు వ్యక్తులు రేవల్లపాలెం మధురవాడ పరిసర ప్రాంతాల్లో ఖాళీ ల్యాండ్ ఎంచుకొని వాటికి సంబంధించిన వంటి పూర్వ డాక్యుమెంట్స్ సంపాదించి వాళ్ళ తాత ముత్తాతల పేర్లు ఉన్నాయని ఆ స్థలాలపై కొన్ని తప్పుడు పత్రాలు తయారుచేసి కొంతమందితో చేతులు కలిపి అక్రమంగా అమ్మి చూపుతున్నారు ముగ్గురు వ్యక్తులు కలిపి తప్పుడు డాక్యుమెంటల్ తో కాకినాడకు చెందిన రామ పద్మజ అనే వ్యక్తికి జిసి కం సేల్ రిజిస్ట్రేషన్ చేశారు 2019 సంవత్సరంలో మరియు 2025 సంవత్సరం జనవరిలో కొంతమంది బాధితులు భూముల్ని ఆక్రమించుకోవడం జరిగినట్టు తెలుస్తుందని పీఎం పాలెం ఏసిపి, సిఏ బాలకృష్ణ ముగ్గురు వ్యక్తులని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కి తరలించడం జరిగిందని తెలియజేశారు.

## సుమారు 4 లక్షల బంగారు వస్తువులు చోరీ

- చాకచక్యంగా రికవరీ చేసిన ఆరిలోవ క్రైమ్ పోలీసులు



**ఆరిలోవ, జులై 11, మేజర్‌న్యూస్:** ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గల 6వ లైన్ వివేకానంద నగర్ లో ఈ నెల 3వ తేదీన తాళం వేసిన ఇంట్లో ఓ దొంగ దొంగతనానికి పాల్పడి పోలీసులకు చిక్కాడు. ఈ మేరకు శుక్రవారం ఆరిలోవ క్రైమ్ విభాగంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రైమ్ ఏసిపి లక్ష్మణరావు, క్రైమ్ సీఐ చక్రధర్ రావు, ఎస్సై హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మణరావు మాట్లాడుతూ ... వివేకానంద నగర్ లో నివాసముంటున్న దర్శిని ప్రియా అనే మహిళ భర్తతో కలిసి వడ్డంగి పార్వతీపురం మన్యం జిల్లాలో ఉంటున్న తన అత్తింటికి వెళ్లేందుకు ఈ నెల మూడవ తేదీన ఇంటికి తాళం వేసి వెళ్లారు. మరల ఏడవ తేదీన రాత్రి ఊరు నుండి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి వెనుక తలుపు పగలగొట్టినట్లు గుర్తించారు. కంగారుపడి ఇంటి లోపలికి వెళ్లి చూడగా ఐరన్ అలమరలో ఉన్న మూడు వరసల గల నెక్లెస్, ఉంగరం, బ్రాస్లెట్ దొంగల పాలైనట్లు గుర్తించారు. దీంతో మరుసటి రోజు ఆరిలోవ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలో దిగిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి , లోకల్ విచారణ ద్వారా నిందితుడు విశలకట్ల సాయికుమార్ గా గుర్తించారు. ఓల్డ్ డైరీ ఫార్మ్ జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులో తీసుకొని విచారించగా తానే దొంగతనం చేసినట్లు తెలపగా నిందితుడు వద్ద నుండి బంగారు ఆభరణాలను పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు ఆరిలోవ క్రైమ్ పోలీసులు. నిందితుడు సాయికుమార్ ను అదుపులో తీసుకొని అరెస్ట్ చేసినట్లు ఏసిపి తెలిపారు. ప్రతి ఇంటికి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండాలని, సీసీ కెమెరాలు ద్వారా దొంగతనాలను అరికట్ట వచ్చునని, ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని సమావేశంలో తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల పిల్లలు జాగ్రత్త వహించాలి

**గాజువాక, జులై 11, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధుల పట్ల పిల్లలు జాగ్రత్త వహించాలని కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) సూచించారు. జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన పరిసర ప్రాంతాల్లో నీటి నిలువలు ఉండకుండా జాగ్రత్త వహించాలని విష జ్వరాలు వ్యాపించే దోమలు మంచి నీటిలోనే పుడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు సాగి విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, జనసేన వార్డు అధ్యక్షులు సిరిసిపల్లి కనకరాజు, సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు,మలేరియా డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు సరికాదు: గణబాబు



**గోపాలపట్నం, జూలై 11, మేజర్‌న్యూస్:** మహిళల పట్ల అసెంబ్లీలో కానీ, బైట కానీ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎవరినైయినా సరే రాజకీయాల నుండి శాశ్వతంగా తొలగించాలని అన్నారు, ఈ మధ్య ఒకరిద్దరు మహిళా ఎమ్మెల్యే లను మహిళలు అని చూడకుండా అతి దారుణమైన వ్యాఖ్యలు చెయ్యడం బాధాకరమని అన్నారు. తలనంతరం, మీ పైశాచిక ఆనందం కోసం, ఒక బ్రేకింగ్ కోసం బూతులు సైతం మాట్లాడటం ఎంతవరకు సమంజశమన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వ రంగా స్కూల్, కాలేజీ లు ఎంతో విద్య విధానంలో ఎంతో పురోగతి సాదించమని విద్యార్థి విద్యార్థులు విద్య విధానం లో మంచి ప్రతిభ కనబరుస్తూ రాని మీడియా సమావేశంలో గణబాబు తెలియజేశారు.

## ఐ.ఎఫ్.ఆర్ / మిలాన్, అయాన్స్ కాన్క్లేవ్ అఫ్ చీఫ్స్ -2026 వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి



**విశాఖపట్టణం, జూలై 11, మేజర్‌న్యూస్:** నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2026 లొ జరగనున్న ఐ.ఎఫ్.ఆర్/మిలాన్ మరియు అయాన్స్ కాన్క్లేవ్ అఫ్ చీఫ్స్ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేవీ, ఎయిర్ పోర్టు, పోర్ట్ అథారిటీ, కస్టమ్స్, రెవెన్యూ, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, పోలీసు, పర్యాటక శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా విభాగాలు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. తొలుత కమోడో ఐ.ఎఫ్.ఆర్ ఐ.బి.వై మాథ్యూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ శాఖల వారి విధులను వివరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వారి సహకారాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నేవల్ ఆఫీస్ ఇంచార్జ్ ( ఆంధ్రప్రదేశ్ ) రజనీష్ శర్మ, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, నేవల్ అధికారులు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 88వ వార్డులో సుమారు రూ.3.13 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, జూలై 11, మేజర్ న్యూస్:** నగర అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గాజువాక జోన్ లోని 88వ వార్డు పరిధిలో సుమారు రూ.3.13 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, వార్డ్ కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. విశాఖ నగరం ఎంతో ఆకర్షణీయమైన నగరమని ఈ నగరాన్ని అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా జీవీఎంసీ నిధులతో 88వ వార్డు పరిధిలో బంగారు పేట, ఇందిరానగర్, ముత్యమాంబ కాలనీ, కొత్తూరు, నాగరాజు తోట, గంగవరంలోని కుంచువానిపాలెం తదితర ప్రాంతాలలో సుమారు రూ.312.85 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, సిసి కాలువలు, సిసి కల్వర్టులు, ఎస్ డబ్ల్యూ డ్రైన్స్, వి ఆర్ సి సి బాక్స్ కలవర్టు లు మొదలైన పనులకు పెందుర్తి శాసనసభ్యులు తో కలిసి శంకుస్థాపన చేశామని, పనులు వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించాలని మేయర్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా 88వ వార్డు లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని, సుమారు రూ.3.13 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు నేడు నగర మేయర్ తో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తుందని శాసనసభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 6వ జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్. శేషాద్రి, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు ఎమ్.ఆర్.ఎస్ ప్రసాద్, సహాయక ఇంజనీరు కేదార్ నాథ్, పలువురు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 11 వినతులు



**విశాఖపట్నం, జూలై 11, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 11 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పీఆర్జీఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 11 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 02, 4వ జోన్ కు 01, 5వ జోన్ కు 01, 6వ జోన్ కు 03, 8వ జోన్ కు 02 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

## జీవీఎంసీ పార్కులు, ఖాళీ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించండి: మేయర్ పీలా



**విశాఖపట్నం, జూలై 11, మేజర్ న్యూస్:** జీవీఎంసీ పార్కులు, ఖాళీ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు రెవిన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు, రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలోని జీవీఎంసీ పార్కులు, ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా పట్టిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. నగరంలో చాలావరకు ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని వాటిని నియంత్రణించవలసిన అవసరం ఉందని అధికారులకు తెలిపారు. నగరంలో పార్కులు, ఖాళీ స్థలాలు ఎన్ని ఉన్నాయని, ఆక్రమణకు గురైనవి, అభివృద్ధి చేసిన పార్కులు, పరస్పర బదలాయింపు ద్వారా మార్పిడి చేసిన స్థలాలు, పార్కులు వాటి వివరాలు పూర్తి నివేదిక సోమవారం నాటికి ప్రభుత్వ జీవోలతో సహా అందించాలని, ఖాళీ స్థలాలు, పార్కులపై తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మేయర్ అధికారులను హెచ్చరించారు. పార్కులు, ఖాళీ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడతానని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో చీఫ్ సిటి ప్లానర్ ఎ.ప్రభాకర్, డిసి(ఆర్) ఎస్.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ మీనా కుమారి, డిప్యూటీ సిటీ ప్లానర్లు ధనుంజయ రెడ్డి, హరిదాస్ రామ్మోహన్, జీవీఎంసీ రెవెన్యూ ఆఫీసర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఇతర పట్టణ ప్రణాళిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీఎంఆర్డీఏ ఛైర్మన్‌కు వినతిపత్రం అందజేత



**విశాఖపట్నం, జూలై 11, మేజర్ న్యూస్:** మద్దిలపాలెం సీఎంఆర్ సెంట్రల్ సమీపంలో ఉన్న శ్రీ భూలోకమాత అమ్మవారి గుడికి రోడ్డు విస్తరణ నేపథ్యంలో ఎటువంటి ఆటంకం కలిగించరాదని కోరుతూ ఆలయ కమిటీ ప్రతినిధులు వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. విశిష్ట చరిత్ర కలిగిన ఈ అమ్మవారి గుడికి ఎంతో ప్రాశస్త్యం ఉందని, ఈ నేపథ్యంలో గుడి అభివృద్ధికి సహకరించాలని ప్రణవ్ గోపాల్‌ని కోరారు. రోడ్డు విస్తరణ నేపథ్యంలో అమ్మవారి గుడి యథాస్థానంలోనే ఉండేవిధంగా చర్యలు చేపట్టి భక్తుల మనోభావాలను గౌరవించాలని కోరారు. అలాగే గుడి ఎదురుగా మూడు రహదారులు ఉన్న పరిస్థితుల్లో పండగల సమయాల్లో రద్దీ నెలకొని భక్తులకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని తెలియజేశారు. ఈ పరిసరాల్లో మూడు రహదారులుగా ఉన్న ప్రాంతాన్ని రెండు రహదారులుగా మార్పు చేసే అవకాశాన్ని పరిశీలించాలని కూడా కమిటీ కోరింది. వినతి స్వీకరించినవీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ గారు మాట్లాడుతూ శ్రీ భూలోక అమ్మవారిని గుడిని యథాస్థానంలో ఉండే విధంగా ఎమ్మెల్యే శ్రీ విష్ణు కుమార్ రాజు గారు, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. మూడు రహదారులను రెండు రహదారులుగా మార్పు చేయడం తమ పరిధిలోనిది కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బేరి గురునాధ రెడ్డి, కార్యదర్శి జీరి అప్పలస్వామి రెడ్డి, కోశాధికారి గాలి శివ కుమార్ రెడ్డి, జీవీఎంసీ 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బర్ల బాలకృష్ణ, బీజేపీ అధ్యక్షుడు ఉమా మహేశ్వర రెడ్డి, జనసేన అధ్యక్షుడు ఎ నాని, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి: గంటా



**విశాఖపట్నం, జూలై 11, మేజర్ న్యూస్:** ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 1 వ వార్డు బాలాజీనగర్ పాచిపేటలో రూ.57 లక్షలతో నిర్మించనున్న రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014-19 మధ్యలో రూ.4,700 కోట్లతో భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని.. ప్రతి గ్రామంలోనూ రోడ్లు, డ్రెయిన్లు, కళ్యాణ మండపాలు, ఆస్పత్రులు నిర్మించామని వివరించారు. అందుకు ధీటుగా అభివృద్ధి చేసి, 93 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రజలు అభివృద్ధి మాటే మర్చిపోయారని, టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులే ఇప్పటికీ కనబడుతున్నాయని పేర్కొన్నారు. స్వార్థ ప్రయోజనాలతో అవాంతరాలు సృష్టించాలని ప్రయత్నించినా పాచిపేటలో రోడ్డు నిర్మాణం జరిగి తీరుతుందని.. గ్రామస్తులు కోరిన విధంగా రేషన్ డిపో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇళ్ల స్థలాల అవకతవకల ఆరోపణలపై దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాచిపేట గ్రామంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమం ఆగిపోతుందని జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేశారని, వైసీపీ ప్రభుత్వాన్ని మించి సంక్షేమాన్ని అందించి ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నామని తెలిపారు. రూ. 2 వేల పెన్షన్ ను రూ. 3 వేలకు పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి అయిదేళ్లు పట్టిందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రూ. 3 వేల పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచి చిత్తశుద్ధి నిరూపించుకుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం 42 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వగా.. 67 లక్షల మందికి తల్లికి వందనం అందించామని వెల్లడించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తమ్మిన సూరిబాబు, కొప్పుల రమేష్, గాడు అప్పలనాయుడు, దండు వెంకటేష్, నరవ రామారావు, దొంతల సూర్య, అనురాధ, ఎమ్మార్వో రామారావు, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## కమిటీ పర్యటన

గిడ్డి సత్యనారాయణ తదితరులు సమావేశంలో పాల్గొని పలు ప్రభుత్వ సంస్థల పనితీరుపై అధికారులతో చర్చించి ఆయా సంస్థల నిర్వహణకు సంబంధించి వార్షిక నివేదికలు, అకౌంట్ల ఆడిట్, పనితీరుకు సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ ఆధ్వర్యంలో జి.వి.ఎం.సి. కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఏ. జాయింట్ కమిషనర్ రమేష్, పర్యాటక సంస్థ డివిజనల్ మేనేజర్ జగదీష్, జిల్లా పర్యాటక అధికారి మాధవి, ఏపిఐఐసి అధికారులు తమ సంస్థల పనితీరు, కార్యకలాపాలపై కమిటీకి వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును మదింపుచేసి వాటి అకౌంట్ల నిర్వహణ, ఆర్థిక నిర్వహణపై నివేదికలను పరిశీలించి, వాటి నిర్వహణను మెరగుపరిచేందుకు ప్రభుత్వానికి తమ కమిటీ సూచనలు చేస్తుందని ఛైర్మన్ కూన రవికుమార్ చెప్పారు. అన్ని ప్రభుత్వ సంస్థలు తమ కార్యక్రమాలపై, అకౌంట్ల నిర్వహణ, ఆడిట్ పై పూర్తిస్థాయి సమాచారంతో కూడిన నివేదికలు అందజేసినపుడే తాము ప్రభుత్వానికి సరైన నివేదికలు అందించగలమని చెప్పారు. రాష్ట్ర పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ పదహారేళ్ల తర్వాత ఈ సమావేశం తొలిసారిగా నిర్వహిస్తోందని ఛైర్మన్ రవికుమార్ పేర్కొన్నారు. విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కార్యక్రమాలు, చేపట్టిన ప్రాజెక్టులపై జి.వి.ఎం.సి. కమిషనర్ కేతన్ గార్గ్ వివరించారు. వి.ఎం.ఆర్.డి.ఏ. కమిషనర్ తరపున జాయింట్ కమిషనర్ రమేష్ సంస్థ కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా విశాఖ నగరాభివృద్ధి సంస్థ ద్వారా న్యాయ వివాదాల సత్వర పరిష్కారానికి చేసిన ఏర్పాట్లపై కమిటీ ఆరా తీసింది. ప్రజలకు త్వరగా సేవలు అందించేందుకు వీలుగా ప్రత్యేక జ్యుడిషియల్ ప్యానెల్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ సూచించారు. విఎంఆర్‌డిఏ అకౌంట్ల ఆడిట్ గురించి కూడా తెలుసుకున్నారు.

## ప్రతీ గ్రామంలో పారిశుధ్య అవగాహన కార్యక్రమాలు జరగాలి

### పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, జూలై 11, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు చేపట్టనున్న ప్రత్యేక పారిశుధ్య పక్షోత్సవంలో ప్రతీ గ్రామంలో పారిశుధ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఆ సమయంలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, స్వచ్ఛమైన తాగునీరు, అనిమియా కమిటీల నిర్వహణ వంటివి చేపట్టాలని సూచించారు. పారిశుధ్య పక్షోత్సవాలు, పీఎం సూర్యఘర్, వెక్టర్ హైజీన్ యాప్ తదితర అంశాలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పక్షోత్సవాల్లో భాగంగా అన్ని గ్రామాల్లోని మురుగునీటి కాలువల్లోని పూడికను తీయించడం, బ్లీచింగ్ వేయడం, చెత్తను శుభ్రం చేయడం, తొలగించిన చెత్తను చెత్త సేకరణ కేంద్రాలకు తరలించడం లేదా గ్రామానికి దూరంగా పారవేయాలని తెలిపారు. ఇందుకు అవసరమైన సామాగ్రి, లేబర్, బ్లీచింగ్, ఇతర ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. అలాగే గ్రామాల్లోని వాటర్ ట్యాంకులను శుభ్ర పరచడం, క్లోరినేషన్ చేయడం, నీటి పరీక్షలు నిర్వహణ, మరమ్మతులకు గురైన పైపులను మార్చడం వంటివి చేపట్టాలని చెప్పారు. పారిశుధ్య సిబ్బంది తప్పనిసరిగా యాప్రాన్, గ్లౌజులు, మాస్క్ ఖచ్చితంగా వినియోగించాలని అన్నారు. పక్షోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేయించాలని అన్నారు. అపారిశుధ్యం, కలుషిత నీటి వలన మలేరియా, అతిసారం, కలరా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటి నిల్వలు లేకుండా సూచించాలని, యాంటీ లార్వా ఆపరేషన్ తప్పనిసరిగా జరగాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో మలాథియన్ స్ప్రే చేయించాలని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, మండల వైద్యాధికారులు తప్పనిసరిగా తమ ప్రాంతంలోని పీహెచ్సీలను సందర్శించి, ఎటువంటి మలేరియా కేసులు లేకుండా చూడాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెక్టర్ హైజీన్ యాప్ ఖచ్చితంగా వినియోగించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ ఓ. ప్రభాకరరావు, ఏపీఈడబ్ల్యుఐడిసి ఈఈ కె.మల్లికార్జున, డీఎల్డిఓ రమేష్ రామన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఆకలి మంటలు చల్లారె దారేది?



**సీతానగరం, జూలై 11 మేజర్ న్యూస్:** మండలంలో గల పంచాయితీలో పారిశుద్ధ్య కార్మికులు గా( క్లాప్ మిత్రాలు )సుమారు 100మంది వరకు పనిచేసున్నారు, 2015 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా వీరిని నియమించింది, కేంద్ర ప్రభుత్వం నిధులు మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా కలిసి వీరి వేతనాలు మొదట్లో చెల్లించేవారు, వీరిని పంచాయతీలకు బదలాయించిన తరువాత వీరి కష్టాలు మొదలయ్యాయి, గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న వీరికి 10 నెలలు వరకు వేతనాలు బకాయిలు ఉన్నాయని, బయట పనులకు వెళ్లలేక, ఇందులో పని చేయలేక కుటుంబాలను పస్తులతో ఉంచలేక ఆందోళనకు గురవుతున్నామని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టినప్పుడు మా కష్టాలు తీరుతాయని ఎంతగానో ఆశ పడ్డాం, కానీ ఏడాది పాలన కాలం ముగిసిన పంచాయతీ కార్మికుల సంక్షేమానికి భరోసా కల్పించిన దాఖలాలు లేవు, కొన్ని చోట్ల మా వేతనాలుచెల్లించాలంటే సర్పంచులకు ఒక నెల వేతనం సమర్పించుకోవాల్సివస్తుంది, పూర్తిగా సర్పంచుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తుంది, కావున ప్రభుత్వం వారు తక్షణమే పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు.




## జిల్లా కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ





**పార్వతీపురం,జూలై11, మేజర్ న్యూస్ :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు శుక్రవారం ఆరోగ్య కార్యాలయం నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఆరోగ్యశాఖ అధికారులు,వైద్య సిబ్బందితో కలిసి జిల్లా ఆసుపత్రి వరకు అవగాహన నినాదాలతో ర్యాలీ కొనసాగించారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జననం,ఆరోగ్యవంతమైన భవిష్యత్ తరం లక్ష్యంగా ఈ సంవత్సరానికి గాను ప్రధాన సారాంశంగా ప్రణాళికాబద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం,అంతరం ఉండాలనే థీమ్ పై మరియు తల్లి కావడానికి సరైన వయస్సు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని అందువల్ల పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని,కుటుంబ వ్యవస్థను సరిగా నడిపే సమర్థత,ఆలోచనా పరిణితి ఉంటాయన్నారు.అలాగే కాన్పుకు కాన్పుకు ఎడం ఉండాలని ఇందుకు తాత్కాలిక కుటుంబ నియాత్రణ పద్ధతులు అవలంబించాలన్నారు. వీటిలో ప్రధానంగా కాపర్ టి, పిపిఐయూసిడి,గర్భనిరోధక మాత్రలు ,కండోమ్, అంతర ఇంజక్షన్ అందుబాటులో ఉన్నాయన్నారు. బాల్యవివాహాల నిరోధంపై అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బిఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, డిపిఎంఓ డా రఘు కుమార్, పిపియూనిట్ వైద్యాధికారులు డాక్టర్ వై.విజయ్ మోహన్,డా లావణ్య, ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ కౌశిక్,పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డా. రవిచంద్ర,డా.గణేష్,డిపిఓ లీలారాణి, డెమో సన్యాసిరావు,ఆరోగ్య పర్యవేక్షకులు పుష్ప,ఇందిర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు డ్రైవింగ్‌పై అవగాహన ఉండాలి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 11 (మేజర్ న్యూస్):** కళాశాల విద్యార్థులకు డ్రైవింగ్ పై అవగాహన తప్పనిసరిగా ఉండాలని ఎల్విన్ పేట శిక్షణ సబ్ ఇన్స్పెక్టర్ అఖిల్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. యువత డ్రైవింగ్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించి రోడ్లపై వెళ్లాలని సూచించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎటువంటి వాహనాలను నడపరాదని అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టం ప్రకారం శిక్షింపబడతారని అన్నారు. యువత డ్రైవింగ్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. డ్రైవింగ్ ద్వారా అవతల వ్యక్తికి ప్రమాదం జరిగితే ప్రమాద తీవ్రతను బట్టి ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. బైక్ పై వెళ్లేటప్పుడు ఇద్దరికీ హెల్మెట్లు ఉండాలని, కారుపై డ్రైవింగ్ చేస్తే సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సలహాలు ఇచ్చారు. అనంతరం కాంపిటేటివ్ పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలో విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డి. రామయ్య, ఎన్ ఎస్ ఎస్ పీ వో శ్రీవాణి, అధ్యాపకులు సత్య, తులసి, అశోక్ కుమార్, కృష్ణారావు, శాంత, చిన్నారం పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలి: ఎంపీడీవో



**గుమ్మలక్ష్మీపురం, జూలై 11, మేజర్ న్యూస్:** మం డలంలో 27 గ్రామ పంచా యతీల్లో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం సక్ర మంగా నిర్వహించాలని ఎంపీ డీవో పి. త్రివిక్రమరావు కోరారు. శుక్రవారం మండ లంలోని చెముడుగూడ పంచా యతీ, పిల్లిగుడ, అడ్డంగూడ, తాటీశీల గ్రామాలలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రీన్ అంబాసిడర్ లు ప్రతి ఇంటి దగ్గరకి వెళ్ళి ప్రభుత్వం అందించిన బుట్టల ద్వారా చెత్తను సేకరణ చేసి తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలన్నారు. అలాగే చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేసి ఎరువులు తయారుచేసి దాని ద్వారా ఆర్థిక వనరుగా మార్చుకోవాలన్నరు. చెముదు కూడా పంచాయతీలో 18 హేబిటేషన్స్ ఉన్నాయని, వీటన్నింటికీ సొంత ఆటోను పెట్టి తడి చెత్త పొడి చెత్తను సేకరించడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఆయన గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకులను పరిశీలించి అక్కడ వాటర్ ట్యాంక్ లో బ్లీచింగ్ కలిపి సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## వెంగళరావు సాగర్ అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**సీతానగరం జూలై 11 మేజర్ న్యూస్ :** మండలం రామవరం గ్రామంలో జరుగుతున్న వెంగళరావు సాగర్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శుక్రవారం ఉదయం పరిశీలించారు. కాంట్రాక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతలో లోటుపాట్లు లేకుండా పక్కాగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలోపు పనులన్నీ పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని వెల్లడించారు. చాలాకాలంగా పెండింగ్లో ఉండిపోయిన ప్రాజెక్టులను పూర్తి చేసి సమృద్ధిగా పంటలకు నీరు అందించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ పెంకి రామారావు తోపాటు తదితరులు పాల్గొన్నారు




## వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి





**గుమ్మలక్ష్మీపురం/ కురుపాం, జూలై 11 (మేజర్ న్యూస్):** కురుపాం నియోజకవర్గ కేంద్రంలో కురుపాం మార్కెట్ యార్డ్ ఆవరణంలో శుక్రవారం కురుపాం నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార మహెూత్సవంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా కడ్రక కళావతి మరియు వైస్ చైర్మన్ గా గార గౌరీశంకర్ రావులు తో మొదట ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం 13 మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, దత్తి లక్ష్మణరావు, కాపు, వెలమ, ట్రైకర్ బోర్డు డెరెక్టర్స్ శేఖర్ పాత్రుడు, అక్కేన మధుసూదనరావు, గొట్టాపు వెంకట్ నాయుడు, పువ్వుల లావణ్య, పాలకొండ ఏఎంసి చైర్మన్ తోయక సంధ్యారాణి, కురుపాం జనసేన సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, నాయకులు డొంకాడ రామకృష్ణ, ఎం. పురుషోత్తం నాయుడు, పొట్నూరు వెంకట్ నాయుడు,జి.ఎం.వలస ఎంపీపీ బొంగు సురేష్, కే. రంజిత్ కుమార్, మండ%శీ%గి భూషణ్, తవిటి నాయుడు, దేవకోటి వెంకట నాయుడు, రాంబాబు, సుమన్, భారతమ్మ, దూళికేశ్వరరావు, శ్రీరామ్ మూర్తి నాయుడు, సుకేష్, సత్యనారాయణ, ఎస్ఎస్ నాయుడు, తమ్మయ్య, భుజంగరావు, కొండయ్య, మార్కెటింగ్ కమిటీ ఏడీ, ఏఓ నియోజకవర్గంలోని కూటమి ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పుస్తకాలు పంపిణీ



**సీతానగరం, జూలై 11, మేజర్ న్యూస్:** పార్వతీపురం నియోజకవర్గ శాసనసభ్యులు విజయ్ చంద్ర జన్మదిన సందర్భంగా పెద భోగిలో ఉప సర్పంచ్ కంకణాలపల్లి అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మీసాల వెంకటరమణ. కోరాడ రామకృష్ణ. చిన్నం నాయుడు .రాజు .కంటూ సూర్యనారాయణ .ఏగోటి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దేశమ్మ తల్లి బంగారమ్మ తల్లికి శాకాంబరీ అలంకరణ



**బొబ్బిలి, జూలై 11, మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం లో నెలకొన్న శ్రీ శ్రీ శ్రీ దేశమ్మ తల్లి బంగారమ్మ తల్లి ఆలయం లో గురువారం శాకాంబరీ అలంకరణ చేపట్టడం జరిగింది. ఈ శాకంబరీ అలంకరణలో శ్రీ చల్లని బంగారమ్మ తల్లి ని భక్తులకు దర్శనం చేసుకుంటున్నారు. అనేక కూరగాయల తో అమ్మ వారిని అలంకరణ చేయడం భక్తులను ఆకట్టుకుంటుంది. ఆలయ అర్చకులు పండా ప్రకాష్ భక్తులు కు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీల లెక్కింపు



**గరుగుబిల్లి, జూలై 11, మేజర్ న్యూస్:** గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలోని పవిత్ర నాగా వళినది ఒడ్డున స్వయం వ్యక్తమై వేంచేసి ఉన్న ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాల హుండీలు లెక్కింపు కార్యక్రమం శుక్రవారం దేవస్థానం అధికారులు చేపట్టారు. శ్రీవెంకటేశ్వరస్వామి మరియు శ్రీకోదండరామ స్వామి ఆలయాల్లోని హుండీల్లో భక్తులు కానుకల రూపంలో నుంచి వచ్చిన ఆదాయంను గ్రామపెద్దలు,దేవా దాయశాఖ అధికారుల సమ క్షంలో తెరిచి లెక్కించడం జరిగిందని దేవ స్థానం కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయం నుంచి 5,17,488 రూపాయలు, శ్రీకోదండ రామస్వామి ఆలయం నుంచి 2,277 రూపాయలు ఆదాయం వచ్చిందని ఈవో సూర్యనారాయణ పేర్కొన్నారు. హుండీల లెక్కింపు కార్యక్రమ మును సాలూరు గ్రూపు దేవాల యాల కార్యనిర్వాహణా ధికారి టి రమేష్ పర్యవేక్షణలో హుండీలు లెక్కింపు చేపట్టామన్నారు. ఈహుం డీల లెక్కింపు కార్య క్రమంలో టి టి డి ఎస్ టి సభ్యులు,శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు ,దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు , మార్కొండ మురళీనాయుడు, మరిశర్ల బలరామునాయుడు, పెడారపు పోలిరాజు ,తదితరులు పాల్గొన్నారు.

## నా జీతాలు చెల్లించండి మహాప్రభో

### గ్రీన్ అంబాసిడర్ ఆవేదన



**సీతానగరం, జూలై 11, మేజర్ న్యూస్:** మండలం రంగంపేట సచివాలయ పరిధిలో రాయిపల్లి నారా యణరావు పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నానని 13 నెలలుగాజీతాలు బకాయి ఉందని, అధికారులకు ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవడంలేదని కాలు అరేగేలాగా స్థానిక సచివాలయానికి. మండల అభివృద్ధి కార్యాలయంకి ఎన్నిసార్లు చెప్పిన ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని గ్రీన్ అంబాసిడర్ గా పనిచేస్తున్న నేను నిరుపేద దళిత కుటుంబాల నుండి వచ్చానని నాకు ఎటువంటి ఆసరా లేదని, నెల నెల సక్రంగా జీతాలు చెల్లించకపోవడంతో నా కుటుంబం పస్తులతో, అర్ధాకలితో అలమటిస్తున్నాయని కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ గారు పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టినప్పుడు ఎంతో సంతోషించామని మా బాధలు తీరుతాయని ఆశించామని కానీ ఈయన కూడా గత పాలకుల బాటలోనే నడుస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నా సమస్య పరిష్కరించాలని అధికారులను కోరుతున్నారు.

## బొబ్బిలి ఆర్‌సిఎం చర్చ్ ఆధ్వర్యంలో మానసిక ఎదుగుదల లేని పిల్లలకు ఆహార దినుసులు పంపిణీ




**బొబ్బిలి, జూలై 11, మేజర్ న్యూస్:** మానసికంగా ఎదుగుదలలేని పిల్లల కొరకు నడప బడుతున్నటువంటి ఆర్ సిఎం చర్చ్ కి శుక్రవారం వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ఉమెన్ సెల్ ప్రెసిడెంట్ & అభ్యుదయ విద్యాసంస్థల అధినేత శ్రీమతి చింతాడ శారద అలాగే అంపావల్లి గ్రామం తరుపున ఆ గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త అయిన శ్రీ ఏగొటి మురళి కలసి కాన్వెంట్ కొరకు 5 రైస్ బాగ్స్ ,ఎగ్స్ , కాయగూరలు, వంట నూనె మరియు వంటకి సంబంధించిన ఇతరత్రా సామాగ్రి ,అలాగే పిల్లల కొరకు దుపట్లు , టవల్లు ,బిస్కెట్స్ అందజేసారు. ఆనంతరం పిల్లలతో వీళ్ళు కొద్ది సేపు సరదాగా ఆటలు ఆడి , ఇకపై ఈ కామెంట్ లో ఉన్నటువంటి పిల్లలకు సంబంధించి ఏ అవసరం వచ్చినా మేము ముందు ఉంటామని భరోసా ఇచ్చారు.

## పంచాయతీ కార్యదర్శులతో వీసీ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**సీతానగరం, జూలై 11, మేజర్ న్యూస్:** మండలంలో స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వి సి నిర్వహించారు . ఆయన ఆదేశాల మేరకు ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు చేపట్టనున్న ప్రత్యేక పారిశుధ్య పక్షోత్సవంలో ప్రతీ గ్రామంలో పారిశుధ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని . పారిశుధ్య పక్షోత్సవాల్లో భాగంగా అన్ని గ్రామాల్లోని మురుగునీటి కాలువల్లోని పూడికను తీయించడం, బ్లీచింగ్ వేయడం, చెత్తను శుభ్రం చేయడం, తొలగించిన చెత్తను చెత్త సేకరణ కేంద్రాలకు తరలించడం లేదా గ్రామానికి దూరంగా పారవేయాలని తెలిపారు. ఇందుకు అవసరమైన సామాగ్రి, లేబర్, బ్లీచింగ్, ఇతర ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. అలాగే గ్రామాల్లోని వాటర్ ట్యాంకులను శుభ్ర పరచడం, క్లోరినేషన్ చేయడం, నీటి పరీక్షలు నిర్వహణ, మరమ్మతులకు గురైన పైపులను మార్చడం వంటివి చేపట్టాలని . గ్రామంలో చేపట్టవలసిన పారిశుధ్యం, తాగునీరు, ఇతర కార్యక్రమాలకు అవసరమైన పనులను గ్రామ కమిటీ తీర్మానంతో సిద్ధం చేసుకోవాలని వివరించారు. ప్రతీ ఒక్కరూ మరుగు దొడ్లను వినియోగించుకొని బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలికేలా గ్రామ ప్రజలను చైతన్యపరచాలని . పారిశుధ్య సిబ్బంది తప్పనిసరిగా యాప్రాన్, గ్లౌజులు, మాస్క్ ఖచ్చితంగా వినియోగించాలని అన్నారు. పక్షోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేయించాలని . స్వర్ణంధ్ర – స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని 3వ శనివారం రోజున నిర్వహించాలని తేల్చి చెప్పారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈ పారిశుధ్య డ్రైవ్ నందు చేపట్టాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీసి లో మండల అభివృద్ధి అధికారి ఎంఎల్ఎన్ ప్రసాద్. ఈవోపీఆర్డి వర్మ .పంచాయతీ కార్యదర్శులుతో పాటు పాల్గొన్నారు.

## చెరువుగట్టుపై మొక్కలు నాటిన కూటమి నాయకులు



**గరుగుబిల్లి, జులై 11,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామం లోని అల్లువాని చెరువుగట్టుపై శుక్రవారం తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంపిణీ చేసిన కొబ్బరి మొక్కలను రావుపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ నగిరెడ్డి సింహాచలం నాయు డు, మండల జనసేన పార్టీ అధ్య క్షులు బోను శివ, తెలుగుదేశం పార్టీ నాయకులు గుంట్రెడ్డి శ్రీరాములు నాయుడు తదితరులు చెరువు గట్టు పై మొక్కలు నాటారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు సింహాచలంనాయుడు,జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివలు మాట్లా డుతూ చెరువుగట్టుపై నాటిన కొబ్బరి మొక్కలు పాడవకుండా ఉండేలా మొక్కలు చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా అల్లవాని చెరువు గట్టు ను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దేందుకు పలు రకాల మొక్కలను నాటడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బిలి శంకర్రావు, మాజీ ఎంపిటిసి సభ్యులు బూరి అప్పలనాయుడు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు మద్రాపు శంకరరావు, తదితరులు పాల్గొన్నా రు.

## ఏఎంసి డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన 'అంబటి'



**గరుగుబిల్లి, జూలై 11, మేజర్ న్యూస్:** కురుపాం వ్యవసాయ మార్కె ట్ కమిటీ డైరెక్టర్ గా అంబటి రామకృష్ణ శుక్రవారం ప్రమాణ స్వీకా రం చేశారు.కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీని ప్రభుత్వం ఇటీ వల నియమించింది.ఈనేపద్యంలో మార్కెట్ కమిటీ నూతన కమిటీ శుక్రవారం కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనం గా జరిగింది.ఈమేరకు మండలం లోని సంతోషపురం పంచాయతీ పరిధిలోని పిట్టలమెట్ట గ్రామానికి చెందిన అంబటి రామకృష్ణకు మార్కె ట్ కమిటీ సభ్యులుగా నియమిం చడంతో రామకృష్ణ ప్రమాణ స్వీకా రం చేశారు.తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పాటు, పార్టీ కార్యక్రమాల్లో తన వంతు చురుగ్గా పాల్గొనడంతో అధిష్టానం మన్ననలు పొందారు. పార్టీకి అంబటి రామకృష్ణ చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవిని కట్టబెట్టింది. అదే విధంగా మార్కెట్ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన అంబటి రామకృష్ణను రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు),తదితరులు అభినందించారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



**లక్కవరపుకోట, జూలై 12, మేజర్ న్యూస్:**మండలం లోని జమ్మాదేవి పేట గ్రామ కేంద్రం గా పని చేస్తున్న మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాల లో శుక్రవారం ప్రపంచం జనాభా దినోత్సవం ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జనాభా యొక్క ముఖ్య ఉద్దేశ్యము జనాభా లెక్కలు అంటే ఏమిటి ఎన్నేళ్ళకు జనాభా లెక్కలు భారతదేశము లో నిర్వహిస్తారు ఏ ఏడాదిలో జనాభా లెక్కలు ప్రారంభించారు ప్రస్తుత ప్రపంచ జనాభా ఎంత ఉంది భారతీయ జనాభా ఎంత ఉన్నది అనే విషయాలను విద్యార్థులకు విపులంగా వివరించారు ఇండియా లో 1.46 (నూట నలభై అరు కోట్ల 38 లక్షల 65 వేలు ) బిలియన్ ప్రజలు నివసిస్తున్నారని జనాభా చైనా ను మించి ప్రపంచం లో అధిక జనాభా కలిగిన దేశం గా ఇండియా వుంది అని ఏ దేశంలో అయినా అక్కడ ఉన్నా వనరుల ఆధారంగా ఎక్కడున్న జనాభా తలసరి ఆదాయం జీవన ప్రమాణాలు నిర్ణయించబడతాయని అవకాశాలు లేని చోట అధిక జనాభా ఉంటే అది పేదరికం దారితీస్తుందని విద్యార్థులకు వివరించారు ప్రపంచ జనాభా 8.23 బిల్లియన్ పైకి చేరుతుంది అని 1987 జూలై 11 నుంచి ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు ఈ ఏడాది జనాభా పెరుగుదల ఇబ్బందులు అలాగే ఫ్యామిలీ ప్లానింగ్ పై అవగాహనా మోటో గా ఒరల్డ్ పాపులేషన్ డే నిర్వహిస్తున్నారు

## సీపీఐ జిల్లా మహాసభల లోగో ఆవిష్కరణ



**బొబ్బిలి, జూలై 11, మేజర్‌న్యూస్:** ఈనెల 26 27 తేదీల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 14వ జిల్లా మహాసభలు బొబ్బిలి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ నాయకులు తెలిపారు. ఈ మహాసభలకు సంబంధించిన లోగోను సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ. జిల్లా 14వ మహాసభలకు ఆహ్వాన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కండాపు ప్రసాద్ రావు. ఆనందరావు, అలమండ. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. సిపిఐ పట్టణ నాయకులు పాలూరి కృష్ణ ఆవిష్కరించారు. ఈ 26న జరిగే ర్యాలీ బహిరంగ సభలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ కే రామకృష్ణ, సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు, , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు. కావున ఈ యొక్క మహాసభలకు అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

## ఇది చెరువు కాదు.. జాతీయ రహదారి...



**పూసపాటిరేగ, జూలై 12, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పూసపాటిరేగ జాతీయ రహదారి కూడలి వద్ద తేలికపాటి వర్షం పడితే చాలు జాతీయ రహదారి చెరువులను తలపిస్తున్నాయి. గత జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమంలో కొన్ని సాంకేతిక కారణాలను ఎరగా చూపి పూసపాటి రేగ జాతీయ విస్తరణ పనులు కిలోమీటర్ నిలిపివేశారు. దీనితో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న సర్వీసు రహదారులు గుంతలు గుంతలు గా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దీనితోపాటు ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఏమాత్రం పేలుకు పాటు వర్షం పడిన వరద నీరు రహదారులపైనే నిల్వలు ఉండడంతో రహదారులను ఆనుకొని ఉన్న దుకాణాలు ఇళ్లవైపు వరద మీరు ప్రవహించే విధంగా పొందడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో జాతీయ రహదారు మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నప్పటికీ ఈ కిలోమీటర్ మేర ఉన్న సర్వీస్ రహదారులను మరమ్మత్తులు చేసేందుకు ఎంహెచ్ఎఐ అధికారులు ఆసక్తి చూపడం లేదు. దీనితో నిల్వ ఉన్న నీటి గుంతల నుంచే వాహనాలు రాకపోకలు సాగించడతోపాటు పలు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని వాహనదారులు గొగోలు పెడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి జాతీయ రహదారి మరమ్మతు పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## గిరిజనులకు మొక్కలు పెంపకంపై అవగాహన



**మెంటాడ జూలై11 మేజర్ న్యూస్:** మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ ఉయ్యా దవలస గ్రామంలో నాబార్డు ఆర్థిక సహకారంతో బ్రెడ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆద్వర్యంలో శు క్రవారం రైతులకు మొక్కల పెంపకం పై అవగాహన కల్పించారు.సుమారు వంద మంది రైతులకు కొన్నాళ్ళు క్రితం ఉచితంగా మామిడి,జీడి తదితర మొక్కలను గిరిజనులకు అందించారు.వాటి సంరక్షణపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం ఏపిఓ చిన్నప్పయ్య,టెక్నికల్ అసిస్టెంట్ సతీష్,సర్పంచ్ భీమారావు బ్రెడ్స్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సుమన్ , ప్రాజెక్ట్ ఆఫీసర్స్ ఆదిత్య, క్రాంతి, శివ, నరేంద్ర , లక్ష్మీ గాయత్రి పాల్గొన్నారు.

## ఇన్ ఆర్బిట్ మాల్‌లో స్క్రీన్స్ నిర్మాణానికి అల్లు అరవింద్ పూజ





**విశాఖపట్నం, జూలై 11, మేజర్‌న్యూస్:** పోర్టు హాస్పటల్ దగ్గర నిర్మిస్తున్న ఇన్ ఆర్బిట్ మాల్ లో ఏర్పాటు చేయనున్న సినిమా స్క్రీన్స్ కి ప్రముఖ నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం పూజలు చేశారు. ఏషియన్ అల్లు అర్జున్ (ఎ.ఎ.ఎ.) సినిమా పేరిట మాల్ లోని 8 స్క్రీన్లు అరవింద్ తీసుకున్నారు. ఇన్ ఆర్బిట్ మాల్ స్ట్రక్టర్ నిర్మాణం ఒక కొలిక్కి రావడంతో టాప్ ఫ్లోర్ లో అరవింద్ పూజా కార్యక్రమాలతో తదుపరి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. విశాఖ పరిసరాల్లో టీసీఎస్.. గూగుల్.. కాగ్నిజెంట్.. సత్వా.. ఏఎన్ఎస్ఆర్.. తదితర ఐటీ సంస్థలతో పాటు రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు కూడా ఊపందుకోనున్న నేపథ్యంలో మాల్స్ కు డిమాండ్ ఉంటుందని భావిస్తున్నారు. కొత్తగా తిమ్మాపురం రామానాయుడు స్టూడియో దగ్గర యూనిటీ మాల్ పనులు ఇప్పటికే మొదలైన విషయం విదితమే. కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, గీతా ఆర్ట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యలమంచిలి అసెంబ్లీ సమన్వయ కర్తగా కరణం ధర్మశ్రీ..

### తాజాగా ఉత్తర్వులు ఇచ్చిన పార్టీ అధ్యక్షులు



**యలమంచిలి, జూలై 11, మేజర్‌న్యూస్:** ఇటీవలే ఉత్తరాంధ్ర లో వైకాపా పార్టీ కీలక నేతలకు మార్పులు చేర్పులు చేశారు.వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర పై ప్రత్యేక దృష్టి సారించడం తో అనేకమంది వైకాపా కీలక నాయకులను వివిధ అసెంబ్లీ నియోజకవర్గల్లో మార్పులు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు.తాజాగా చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అనకాపల్లి పార్లమెంటరీ సమన్వయకర్త గా పని చేస్తుండగా వైకాపా అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కరణం ధర్మశ్రీ పనితీరు ను గుర్తించి తాజాగా యలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కర్తగా బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.దీనితో కరణం ధర్మశ్రీ పార్టీ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బూత్ స్థాయి అధికారులకు శిక్షణా తరగతులు

### పాల్గొన్న ఆర్డీవో రామ్మోహనరావు



**బొబ్బిలి, జూలై 11: మేజర్ న్యూస్:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో నాలుగు మండలాల బూత్ స్థాయి అధికారులు శిక్షణా తరగతులను ఈ నెల 9 వ తేదీ నుంచి నుండి ప్రారంభించడం జరిగినది. ఇంతవరకు బొబ్బిలి మండలం లో ఉన్న బూతు స్థాయి అధికారులు అందరికీ మొన్నను నిన్నను రెండు దినములలో శిక్షణ తరగతులు పూర్తి చేయడమైనది. ఇందులో భాగంగా ఈరోజు పోలింగ్ కేంద్రం నెంబరు 101 నుండి 151 వరకు ఉన్న బొబ్బిలి & రామభద్రపురం మండలాల బూత్ స్థాయి అధికారులు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా అందరు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి అర్హులైన ఓటర్ల దగ్గర నుండి ఫారం 6 క్లైములను సేకరించవలెను. అదేవిధంగా చనిపోయిన మరియు శాశ్వత బదిలీలు ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిపోయిన ఓటర్లను వాటర్ జాబితా నుండి తొలగించుటకు ఫారం 7 ద్వారా చర్యలు చేపట్టిన చేపట్టవలెను. మరియు జాబితాలో ఉన్న వివరాల్లో తప్పులు ఉన్న ఎడల సవరణలు చేయుటకు ఫారం 8 ద్వారా సవరణ చేయవలెనని తెలియజేయడమైనది. అదేవిధంగా బూత్ స్థాయి అధికారులుబిఎల్ ఓ ఉద్యోగం పట్ల చాలా బాధ్యతయుతంగా వ్యవహరించాలని అదేవిధంగా వాటర్ల పట్ల గౌరవప్రదంగా వ్యవహరించాలని కోరడమైనది. భవిష్యత్తులో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సమయస్ఫూర్తితో ఉద్యోగం చేయాలని హితువు చేయడమైనది. ఈ కార్యక్రమానికి బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు బొబ్బిలి తహసీల్దార్ మరియు ఏఈఆర్ఓ శ్రీ ఎం శ్రీను, స్థానిక బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి, స్థానిక బొబ్బిలి ఎంపీడీవో పి రవికుమార్ మరియు బొబ్బిలి నియోజకవర్గ ఎన్నికల ఉప తహసిల్దార్ శ్రీ బలివాడ గౌరీశంకర్రావు, ఇతర ఎన్నికల సిబ్బంది మరియు బొబ్బిలి రామభద్రపురం మండలాల బూచి స్థాయి అధికారులు పాల్గొనడమైనది.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**లక్కవరపు కోట, జూలై 11, మేజర్ న్యూస్:** మండలం లో గురు పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ ఎల్ కోట ఈ సందర్భంగా శ్రీ సాయి మందిరం లో స్వామివారికి వేకువ జామునే పా లాబిశేఖం, ప్రత్యేక పూజలు నిర్వహించారు..సాయి కీర్తనలతో సాయి మందిరం మారుమోగినది. ప్రతి సంవత్సరం షిరిడి పుణ్యక్షేత్రంలో షిరిడి సాయిబాబాకి ఏ విధంగా పూజలు నిర్వహిస్తారో అదే విధంగా ఎల్ కోట సాయి మందిరంలో గురు పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా అత్యంత వైభవం గా కనుల పనుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు శ్రీనాథ్ భాస్కర్ రావు నాగార్జున తదితరుల ఆధ్వర్యంలో వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి సాయినాదున్ని వేడుతూ ప్రత్యేక హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది మధ్యాహ్నం 12 గంటలనుండి మందిరం ప్రాగనంలో భక్తులకు మహా అన్నదానం( ప్రసాదం) వితరణ జరిపారు. ఈ అన్నదానానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరై అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు గురు పౌర్ణమి సందర్భంగా రామాయణం సుందరకాండ శ్రీకృష్ణ చరితామృతం అవతరణ పై నిర్వహించిన పోటీ పరీక్ష లో గెలుపొందిన వారికీ బహుమతులు ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు సాయంత్రం బాబా ఉత్సవ విగ్రహం మేళ తాళాల నడుమ ఊరేగించారు గోల్డ్ స్టార్ జంక్షన్ గొల్జాం గ్రామంలో గల సాయి మందిరాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు శుక్రవారం సంతపేట గ్రామం లో గురుపౌర్ణమి ఉత్సవాల కొనసాగింపు లో భాగంగా వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది

## నియోజకవర్గంలో హైటెక్ పాలన: బడ్డుకొండ



**నెల్లిమర్ల, జూలై 11, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో హైటెక్ పాలన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని అలుగోలు, మల్యాడ, ఒమ్మి, సతివాడ, తమ్మాపురం, తంగుడిబిల్లి గ్రామాలలో శుక్రవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ గెలిచిన వంద రోజుల్లో వంద కంపెనీలు స్థాపించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని మోసపూరిత హామీ ఇచ్చి ఓట్లు వేయించుకున్నారని విమర్శించారు. వైసిపి హయాంలో పేదలకు సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది రూపాయలు ఇస్తే అది మరిచిపోయి జనసేన ఎమ్మెల్యే ఇచ్చిన డొక్కు తీసుకుని ఓట్లు వేశారని, ఇప్పుడు వారి డొక్క మాడిపోతుందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో కీర్తిశేషులు సాంబశివరాజు, పతివాడ నారాయణ స్వామినాయుడు, తాను చేసిన అభివృద్ధి తప్ప ఏమీ చేయలేదన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబల్ల సుధారాణి, జడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, మత్స సత్యనారాయణ, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దంతులూరి గిరిబాబు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు చనమల్లు తులసి తదితరులు పాల్గొన్నారు.

## డ్రమ్ము సీడర్‌తో వరి నాట్లు



**లక్కవరపుక్కోట, జూలై 10 మేజర్ న్యూస్:** లక్కవరపు కోట మండలం లింగంపేట యూనిట్ సంతపేట గ్రామంలో రైతులు డ్రమ్ము సీడర్ తో వరి నాటులు వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా సంతపేట రైతులు గేదల రాము, గేదెల నాయుడు డ్రమ్ సీడర్ తో వరి నాట్లు వేయడంతో పాటు కలుపు నివారణలో భాగంగా పప్పు జాతులకు సంబంధించిన మినుములు, పెసలు, బొబ్బర్లు, ఉలవలు, ఆకు కూరలు గోంగూర, తోటకూర పంటలు వేయడం వలన కలుపు నివారణ జరగడంతో పాటు రైతుకు అదరపు ఆదాయం చేయకూరాడం జరుగుతుంది అని ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద రావు అన్నారు దీనివలన ఆకుకూరలు వాతావరణంలో ఉండే నత్రజని సేకరించి పంటకు అందించడంతోపాటు అధిక దిగుబడి రావడానికి దోహదపడుతుంది అని. కలుపు నివారణలో భాగంగా భూములు కలేధులు ఉన్నప్పుడు ఏరువుగా మారి భూమికి సారైనా అందిస్తుందని తెలిపారు. ఈ విధంగా చేయడం వలన రైతులకు యూరియాకి డిఏపి కి అయ్యే ఖర్చులు మిగులుతాయని ప్రకృతి ఆనంద రావు గారు తెలియజేశారు. రైతులందరూ ఈ పద్ధతులు పాటించడం వలన రైతుకి వ్యవసాయనిక అయ్యే పెట్టబడును తగ్గించుకోవచ్చని రైతులకు సూచనలు చేయడం జరిగింది. ఈ విధానం ఈ సంవత్సరం ట్రయల్ ప్లాట్స్ ఎటు తిరుగుతుందని ఇది సక్సెస్ అయినట్లయితే భవిష్యత్తులో మరింత విస్తరణ పెంచడానికి వ్యవసాయ సాగుతారా కృషి చేస్తామని ఆయన రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కోటి బాబు యూనిట్ ఇంచార్జ్ బి జానకి ఐ సి ఆర్ పి లు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకోవాలి



**నెల్లిమర్ల, జూలై 11, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చెప్పారు. భోగాపురం మండలం ముంజేరు జనసేన కార్యాలయంలో నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి గాంధీనగర్ కాలనీకి చెందిన అక్షంతల పద్మావతి శ్రీనివాసరావుకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి పాలన సాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జనా సంధ్యారాణి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జనా ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు ఎంఎం నాయుడు, ముడుమంచి బాబూరావు, మద్దిల అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## బైరిపురం ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమావేశం.!

### ఒకే వేదికపై మాజీ సర్పంచులు ధనుంజయ, కృష్ణమూర్తిలు.!




**మెరకముడిదాం జూలై 10 మేజర్ న్యూస్:** బైరిపురం ఉన్నత పాఠశాలలో గురువారం పేరెంట్స్ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామానుజాచార్యులు ఉరఫ్ రాంబాబు మాస్టారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశము లో మాజీ సర్పంచులు కెంగువ. ధనుంజయ, పప్పల కృష్ణమూర్తి తో పాటు సింగారపు రామకృష్ణ మాస్టారు, మండల ఉపాధ్యక్షులు లక్ష్మీ ప్రతినిధి కందుల మల్లి, కెంగువ. నరసింహమూర్తి, పప్పల కృష్ణ మిల్లి కృష్ణ , పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ రామానుజాచార్యులు మాట్లాడుతూ ఈరోజు సహృద్భావ వాతావరణంలో విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు సంయుక్తంగా పాల్గొని ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు సత్ప్రవర్తనకు దోహదపడతాయని తెలిపారు. పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని సన్మార్గంలో నడిపించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేయాలని, ఆ బాధ్యత విద్యార్థులు తల్లిదండ్రులపై ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్రజాప్రతినిధుల సహకారం కూడా పాఠశాలకు ఉండాలని పాఠశాల అభివృద్ధిని కోరుకునే వారిలో ప్రజాప్రతినిధులు పాత్ర ముందుండాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపకులు కృషితోనే ఈ ఏడాది బైరిపురం ఉన్నత పాఠశాలకు 10వ తరగతి పరీక్షల్లో మండలంలోనే ప్రధమ ర్యాంకు రావడం. హర్శనీయమన్నారు. వీరందరూ కృషి ఎప్పటిలాగే పాఠశాలకు అందించాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ రామానుజాచార్యులు ఆత్మీయ సమావేశమునకు హాజరైన విద్యార్థులు తల్లిదండ్రులను ప్రజాప్రతినిధులను కోరారు.. ఇదిలా ఉండగా బుదరాయ వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ పెద్దలు ఆత్మీయ సమావేశమునకు విచ్చేసిన విద్యార్థులు తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు సహ బంతి భోజనం ఏర్పాటు చేశారు. ఇందులో మండల బిజెపి అధ్యక్షులు సరిది రామనాయుడు తోపాటు గ్రామ సర్పంచ్ తమ్మి నాయుడు, మాజీ సర్పంచ్ లు రెడ్డి వెంకట్ నాయుడు, బాల బంగారు నాయుడు, మాజీ జెడ్పిటిసి సింహాచలం తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకుడు రెడ్డి .భాస్కరరావు, బాల మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్సాహంగా ఉల్లాసంగా మెగా పి.టి.ఎం. 2.0



**మెరకముడిదాం, జూలై 10 మేజర్ న్యూస్:** గురువారం మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా హెడ్మాస్టర్లు ఆధ్వర్యంలో, సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పర్యవేక్షణలోనూ మెగా పిటిఎం 2.0 ను ఉల్లాసంగా, ఉత్సాహంగా పండగ వాతావరణంను తలపించే విధంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె . భాస్కర రావు గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాల్గొన్నారు. మండల మండల విద్యాశాఖ అధికారులు ఎం. చంద్రశేఖర్ మరియు టి. ధర్మశ్రీలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి జి. భాస్కరరావు మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు, పిల్లలతో పాటు అధ్యాపకులు ఒకే వేదికపై వచ్చి ఇలాంటి ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం శుభ పరిణామముగా భావించాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ మెగా పి.టి.ఎం. 2.0 నిర్వహిస్తోందని, తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాల నిర్వహణలో భాగస్వామ్యం చేయడం 2.0 ముఖ్య ఉద్దేశం అని అన్నారు . మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్ ధర్మ శ్రీనులు మాట్లాడుతూ తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాలను ఏర్పాటు చేయడం విద్యా వ్యవస్థలో నూతన అధ్యాయం ప్రారంభానికి శుభ సూచకమని అన్నారు. చిన బంటుపల్లి యూపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర పిఆర్టియు అసోసియేట్ అధ్యక్షులు ఆల్తి. రాంబాబు, మరియు విద్యా కమిటీ వైస్ చైర్మన్ బోడసింగి ఉమ ఆధ్వర్యంలో మెగా పిటీఎం 2.0 ఆత్మీయ సమావేశమును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంబాబు మరియు కమిటీ వైస్ చైర్మన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముందుగా మాట్లాడారు. ఈ సమావేశాల అవసరాన్ని ఆవశ్యకతను వీరు తెలియజేశారు. అనంతరం తరగతి వారీగా పిల్లల సామర్థ్యాలను పరిశీలించి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. తల్లులు పిల్లలతో ఫోటో షూట్, స్త్రీలకు రంగ వల్లులు పోటీలు, మ్యూజికల్ చైర్ పోటీలు, లెమన్ ఇన్ స్పూన్ పోటీలు నిర్వహించారు. పురుషులకు టగ్గా ఫోర్ నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. తల్లులకు పిల్లల చేత పాదాభివందనం చేయించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం విద్యార్థులు తల్లిదండ్రుల తో సహపంక్తి భోజనంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో చిన బంటుపల్లి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ అండ్ ఎంపీటీసీ, కోట్ల కృష్ణమూర్తి నాయుడు, మెగా పిటిఎం 2.0 విట్నెస్ ఐ. అప్పారావు, ఉపాధ్యాయులు, హాజరు కాగా, గరుగుబిల్లిలో సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు, ఎంపీటీసీ చందక. చిరంజీవి నాయుడు, మాజీ ఎంపీటీసీ ఆవాల సన్యాసి అప్పలనాయుడు, గరుగుబిల్లి మెగా పేటియం 2.0 విట్నెస్ గౌరి నాయుడు, గరుగుబిల్లి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కళ్లెం. విజయ, ఇన్చార్జి హెచ్ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**రామభద్రపురం, జూలై 11, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ చెప్పారు. శుక్రవారం సాయంత్రం చింతల వీధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఏ ఏ పథకాలు అందుతున్నాయో తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నారని, అలాగే తల్లికి వందనం కార్యక్రమం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 13 వేల రూపాయలు తల్లుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. రైతు సంక్షేమం గురించి కేంద్రంతో పాటు రాష్ట్ర నిధులు జోడించి రైతులకు అన్నదాత సుఖీభవ పథకం త్వరలో అందజేయుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సు పరిపాలనల తో అభివృద్ధి చేయుటకు ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, వార్డ్ మెంబర్ చింతల కృష్ణ, నీటి సంఘం చైర్మన్ పూడి రామి నాయుడు, మజ్జి రమేష్, చింతల అప్పలనాయుడు, గనివాడ సత్యనారాయణ, నల్ల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రి చేరుకున్న ఉత్తరాంధ్ర భవాని దీక్ష సేవ పీఠం భక్తులు



పూసపాటిరేగ, జూలై 13, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్రాకు చెందిన దుర్గా భవాని సేవ పీఠం భక్తులు ఇంద్రకీలాద్రిలో ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారికి ఆషాడ సారే సమర్పించేందుకు విజయవాడ భవాని భక్తులంతా శుక్రవారం తరలి వెళ్లారు. ఉత్తరాంధ్ర నుంచి ప్రతి ఏటా ఆషాడమాసంలో ఆషాడ సారి ను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా ఈసారి కూడా అమ్మవారికి ఆషాడ సారను తీసుకొని వెళ్లేందుకు అంత సిద్ధం చేసినట్లు ఉత్తరాంధ్ర భవానీల సేవ పీఠం అధ్యక్షులు పులపా మల్లేశ్వరరావు తెలిపారు. అమ్మవారికి ఆషాడ సారెను శనివారం సమర్పించేందుకు ముందస్తుగా ఆలయ కార్యనిర్వాహణాధికారి నాయకును కలిసి అనుమతులు తీసుకున్నట్లు మల్లేశ్వరరావు స్పష్టం చేశారు. మొత్తం 1500 మంది భవాని భక్తులు ఇంద్రకీలాద్రి కొండకు చేరుకొని శనివారం 9 గంటలకు సారె ను సమర్పించి మొక్కులు తీర్చుకోనున్నట్లు ఈ సందర్భంగా సేవపేట అధ్యక్షులు మల్లేశ్వరరావు తెలిపారు.

## సమాజంలో గురువు స్థానం గొప్పది

### జూనియర్ సివిల్ జడ్జి హేమా శ్రవంతి



**బొబ్బిలి, జూలై 11, మేజర్ న్యూస్:** సమాజంలో గురువు స్థానం ఎంతో ఉన్నతమైనదని బొబ్బిలి న్యాయస్థాన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి హేమ స్రవంతి అన్నారు. గురు పౌర్ణమి నేపథ్యంలో బొబ్బిలి ఉప ఖాజానాధికారి పి వి పద్మనాభం ప్రధానోపాధ్యాయులను సత్కరించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవకులు, రోటరీ మరియు కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ ,ఉపాధ్యాయులు జె రాజు తో పాటు మరో 15 మంది ప్రధానోపాధ్యాయులు ,మండల విద్యాశాఖాది కారులకు జూనియర్ సివిల్ జడ్జ్ హేమ స్రవంతి చేతుల మీదుగా దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో గురువే ప్రముఖమైన వ్యక్తని జ్ఞానాన్ని అందించే ఏకైక వ్యక్తి గురువని అన్నారు.సిబ్బంది అప్పల నాయుడు,పుష్పలత,స్వాతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అనుమతి లేనిదే ధర్నాలు, ర్యాలీలు నిషిద్ధం : డీఎస్పీ



**చీపురుపల్లి జూలై 11 మేజర్ న్యూస్:** సెక్షన్ 30 , 31 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం ఎవరైనా వ్యక్తులు, సమూహాలు, సంస్థలు ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, బంద్ కాల్స్, నిర్వహించాలనుకుంటే తదన గుణంగా లోకల్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ చీపురుపల్లి వారి పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని డీఎస్పీ ఎస్ రాఘువులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పరిమితులు కూడా విధించినట్టు వివరించారు. కార్యక్రమంలో ఎంత మంది వ్యక్తులు పాల్గొంటారు, మోటారు వాహనాలు ఎన్ని ఉంటాయి, కార్యక్రమం తాలూకా రూట్ ఏంటి అనేది పొందుపరుస్తూ దరఖాస్తు చేసుకుని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనుమతులు తీసుకోని యడల చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ యాక్ట్ ప్రకారం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వారి ఉత్తర్వులు ఈ నెల రాత్రి 10 నుంచి ఆగస్టు10 రాత్రి 10 గంటల వరకు అమల్లో ఉంటాయని డీఎస్పీ రాఘువులు స్పష్టం చేశారు .

## మూలకు చేరిన స్కానింగ్ యంత్రం...

### టెక్నీషియన్ లేక ఎక్స్‌రే గదికి తాళం

### ఇది పేదల దవఖాన దుస్థితి



**చీపురుపల్లి జూలై 11 మేజర్ న్యూస్:** రోగులకు నిత్యం సేవలు అందజేయాల్సిన చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు స్కానింగ్ చేసే యంత్రం నిరుపయోగంగా మూలకు చేరితే, టెక్నీషియన్ లేక ఎక్రే విభాగానికి నిత్యం తాళాలు వేసి ఉండడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు, గర్భిణీలకు అవస్తలు తప్పడంలేదు. అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రికి వచ్చేరోగులకు సిబ్బందికి అనుకూలమైన ఆసుపత్రికి వెళ్లే వెసులుబాటు మాత్రం చిరునామా చెప్పిమరి సహకరిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఎక్స్ రే తదితర సేవలు విభాగానికి గత కొద్ది రోజులుగా తాళాలు దర్శనమిస్తున్నాయి. ఇక్కడ రేడియాలజీ సహాయకులుగా పనిచేస్తున్న వ్యక్తికి మరో ఆసుపత్రికి బదిలీ కావడంతో ఇక్కడ ఖాళీ ఏర్పడింది . ఈ ఖాళీని ఇంతవరకు భర్తీ చేయకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఎక్రే కోసం వచ్చే రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను సంప్రదించవలసిన దుస్థితి నెలకొంది. ఆసుపత్రిలో నెలకొన్న దుస్థితిపై అధికారులు, పాలకవర్గం దృష్టి సారించి త్వరితగతిన ఎక్రే, గర్భిణుల స్కానింగ్ విభాగాన్ని తెరిపించాలని స్థానికులు కోరుతున్నారు. ఇక్కడి ఆసుపత్రికి ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులు తాకిడి ఎక్కువ కావడంతో వారికి అవసరమైన చికిత్స అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ వైద్య సేవలు అందవలసిన పరిస్థితి లేకపోవడంతో సమీప ఆసుపత్రులకు, విజయనగరం జిల్లా కేంద్రానికి రిఫర్ చేస్తూ స్థానికంగా వైద్యులు చేతులు దులుపుకుంటున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. ప్రైవేటు ఎక్రే కేంద్రాలలో వేలకు వేలు బిల్లులు చెల్లించుకోలేక రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆసుపత్రిలో గర్భిణీలకు స్కానింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు సంబంధిత రేడియాలజిస్టును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇదే తంతు కొనసాగితే ఆసుపత్రి సిబ్బందికి కాసుల పంట పండితే, పేదలకు దూరంగా దవఖాన మిగులుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం: అచ్యుతరావు



**గరుగుబిల్లి, జులై 11,మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమా వేశం శనివారం మధ్యాహ్నం రెండు న్నర గంటలకు చినమేరంగిలో జరుగుతుందని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు వెల్లడించారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కురుపాం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పాముల పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విస్తృతస్థాయి సమావేశంకు ముఖ్య అతిథిగా పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు హాజరుకానున్నారని వెల్లడించారు. ఈమేరకు మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు, హాజరు కావాలని అచ్యుతరావు కోరారు.

# ప్రజల అభివృద్ధి,సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ముత్యాలమ్మపాలెం పంచాయతీ**
**సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో**
**: టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల ముత్యాలు**

**పరవాడ, జూలై 11, మేజర్‌న్యూస్:** మండలం లో గల ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో మత్స్యకార సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల ముత్యాలు ఆధ్వర్యంలో జరిగిన సూపరిపాలన, తొలి అడుగు ముత్యాలమ్మపాలెం లో నిర్వహిస్తున్నారు. పార్టీ శ్రేణులతో కలిసి చింతకాయల ముత్యాలు సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలతో డోర్ టూ డోర్ తిరిగి పథకాలపై ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇళ్ల వద్ద ప్రజలతో రాష్ట్ర మత్స్యకార నేత టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల ముత్యాలు మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన



జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షులు కోవిరి ముత్యాలు, మత్స్యకార నాయకులు అర్జిల్లి అప్పారావు, స్కూల్ కమిటీ చైర్మన్ అర్జిల్లి కృష్ణ, టిడిపి నాయకులు, అర్జిల్లి అప్పలరాజు, తెలుగుదేశంపార్టీ నాయకులు , మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## మొగలి పురం గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో



**సబ్బవరం, జూలై 11, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం మొగలిపురం గ్రామంలో శుక్రవారం జడ్పీ సీఈవో నారాయణమూర్తి పర్యటించి ఎస్ డబ్ల్యు పి సి షెడ్ వద్ద వర్మి పరిశీలించి వాటి వినియోగం గూర్చి అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంక్ పరిశీలించి సానిటేషన్ క్రమం తప్పకుండా చేయమని సూచించడమైనది. కొత్త సచివాలయం సందర్శించి నిర్మాణ పనులు పరిశీలించడమైనది. అసంపూర్తిగా మిగిలిపోయిన జల జీవన మిషన్ పనులు గురించి చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ , ఈవో ఆర్డి చైతన్య , పంచాయతీ సెక్రెటరీ రజిని , గ్రామ పెద్దలు తమరాన బంగారు నాయుడు , అంగటి నానాజీ ,సత్యనారాయణ, మేడపాటి రాము, గండి నరేష్, బైలపూడి పోతు నాయుడు, రాంబాబు మొదలగువారు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ బాధ్యతగా తీసుకోవాలి



**రావికమతం, జూలై 11, మేజర్‌న్యూస్:** కుటుంబ నియంత్రణ దంపతులు బాధ్యతగా తీసుకోవాలని ఐసిడిఎస్ , సిడిపిఓ వి. మంగతాయారు పిలుపునిచ్చారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది మండల కేంద్రంలో జనాభా నియంత్రణ పై అవగాహనకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో వనరులకు అనుగుణంగా జనాభా ఉన్నయెడల సంపన్న దేశం అవుతుందన్నారు. మరొకవైపు దంపతులు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కోరని తెలిపారు. ప్రభుత్వాలు సంక్షేమం అభివృద్ధికి సవాళ్లు ఎదుర్కొనవాల్సిన అవసరం లేదని తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రమణ మూర్తి రాజు 74 వ జన్మదిన వేడుకలు



**అచ్చుతాపురం, జూలై 11, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు ఇన్చార్జ్ యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) 73 వసంతాలు పూర్తి చేసుకుని 74వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాంబిల్లి మండల పార్టీ ప్రెసిడెంట్ కిషోర్ ఆధ్వర్యంలో కన్నబాబు గృహము నందు కన్నబాబు జన్మదిన వేడుకలు నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో కేక్ కటింగ్ చేయడమైనది నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ కన్నబాబుతో వారు ఉన్న అనుభవాల గురించి వారి రాజకీయ ప్రస్థానం గూర్చి ప్రసంగించడం అయినది ఈ కార్యక్రమంలో ఎంపీపీ శిరీష శ్రీనుబాబు, జడ్పీటీసి ధూళి నాగరాజు , కోవిరి రామకృష్ణ రాంబిల్లి మండలం వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు నెట్టెం సత్యనారాయణ ,గోకివాడ వెంకటసూరి మాస్టర్ రాంబిల్లి మండల యువజన విభాగ అధ్యక్షులు ధూళి వెంకి నియోజకవర్గ వికలాంగ అధ్యక్షులు రేబక రాముగారు మరియు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరాపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా




**దేవరాపల్లి, జూలై 11, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ , అనకాపల్లి సబ్ డివిజన్ పరిధిలోని దేవరాపల్లి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా స్టేషన్‌లోని శుభ్రత, నిర్వహణ, రికార్డుల నిర్వహణ, కేసుల పెండింగ్ స్థితి తదితర అంశాలను సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు పరిశీలించి వాటి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. పాత కేసులను వేగంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

నేరాల స్వరూపం, నేర చరిత్ర గలవారి చరిత్రపై ఎస్పీ గారు అధికారుల నుండి వివరాలు సేకరించి, అనుమానితులపై నిరంతరం గమనింపు పెట్టి, అవసరమైతే కౌన్సెలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణాపై గట్టి చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

మహిళల భద్రత, విద్యార్థుల రక్షణకు సంబంధించి ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, మహిళా చట్టాలపై 'శక్తి' యాప్ ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికీ తెలియజేసి, అందరూ ఆ యాప్‌ను డౌన్లోడ్ చేసుకునేలా ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. రహదారి భద్రతా ప్రమాణాలు, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను వివరించి, ప్రతి ప్రాంతంలో అవగాహన కల్పించి ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

తనిఖీ అనంతరం ఎస్పీ శ్రీరామపురం చెక్‌పోస్టును పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీలు విస్తృతంగా నిర్వహించాలని, ఇతర మార్గాల్లో కూడా డైనమిక్ తనిఖీలు చేపట్టాలని స్థానిక ఎస్సైకు సూచించారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో కె.కోటపాడు సిఐ పి.పైడపు నాయుడు, దేవరాపల్లి ఎస్సై టి.మల్లేశ్వరరావు తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సబ్బవరం ప్రపంచ జనాభా దినోత్సవం



**సబ్బవరం, జూలై 11, మేజర్‌సూర్య:** సబ్బవరం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, సబ్బవరం లో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. బి. సీతలక్ష్మి అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. బి. శంకర్, తెలుగు విభాగాధిపతి డా. ఎస్. సత్యనారాయణ, గణిత విభాగాధిపతి శ్రీ ఎం.వి. రామకృష్ణ, వాణిజ్య విభాగాధిపతి శ్రీ ఎం. గోవిందరావు, వాణిజ్య లెక్చరర్ శ్రీమతి బి. లక్ష్మి, చరిత్ర లెక్చరర్ డా. ఎల్. గణేశ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు జనాభా ప్రాముఖ్యత, దానికి సంబంధించిన గణాంకాలు, సామాజిక ప్రభావాలపై అవగాహన కలిగించారు. ప్రజలందరిలో జనాభా నియంత్రణ ప్రాముఖ్యతను వివరించారు.

## దేవుడు బాబుకు శుభాకాంక్షలు తెలిపిన పి.బి.వి.ఎస్.ఎన్ రాజు

**సబ్బవరం, జూలై 11, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలంలో గల శ్రీ దుర్గ మాంబ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన గండి దేముడు బాబు కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన



ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ ఏ ఏ పి) డైరెక్టర్ పిబివిఎస్ఎన్ బుచ్చిరాజు . మండల ప్రధాన కార్యదర్శి కోరాడ శీను కొత్తూరు గణేష్, లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం - అవగాహన




**శ్రీకాకుళం, జూలై 11, మేజర్‌న్యూస్:** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని జనాభా పెరుగుదల, దాని పర్యవసానాలు, ఆరోగ్య, సమానత్వ అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమం, భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ – మేరా యువ భారత్ (ఎన్‌వైకె) మరియు ఆర్థిక శాస్త్ర విభాగం, శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. సుధ పాల్గొని మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జనాభా పెరుగుదల ప్రధాన సవాలుగా మారిందని పేర్కొన్నారు. పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలు అధిక జనాభా వల్లనే ముద్ర పడుతున్నాయని, వీటిని ఎదుర్కొనడానికి సమగ్ర విధానాలు అవసరమని పేర్కొన్నారు.

విశిష్ట అతిథిగా మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ కె. వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకోవడం ద్వారా, జనాభా పెరుగుదలపై సమాజాన్ని చైతన్యపరచడం అవసరమన్నారు.

కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వై. పోలినాయుడు మాట్లాడుతూ, ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. చిన్న కుటుంబాలు, సమగ్ర అవగాహన కలిగి వ్యవస్థాగత మార్పులు తేవాలన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్. శ్రీనివాస పాత్రో మాట్లాడుతూ, ప్రతి సెకనుకు ముగ్గురు చొప్పున జనాభా పెరుగుతోందని, ఇది భవిష్యత్‌కు తీవ్రమైన ప్రభావాలు కలిగించగలదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎమ్.వి. సత్యనారాయణ, అధ్యాపకులు బి. వరలక్ష్మి (హిస్టరీ), డా. వి. వెంకటరావు (ఫిలోసఫీ), కూన వాసుదేవరావు (అర్థశాస్త్రం) తదితరులు పాల్గొన్నారు.మేరా యువ భారత్ గణాంక అధికారి, డీ. శ్రీనివాసరావు మరియు వాలంటీర్లు మట్టా ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి

### : ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జూలై 11, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీకాకుళం నగర పరిధిలోని కాజీపేట అరసవల్లి లో పార్టీ శ్రేణులతో కలసి ఆయన పర్యటించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధినీ వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ, అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు . తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే ధైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్య వచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు, వార్డు ఇన్చార్జిలు నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు. క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాదమిక పాఠశాల అభివృద్ధి హార్దిక సహాయం



**కంచిలి, జూలై 11, మేజర్‌న్యూస్:** కంచిలి మండలం సాలిన పుట్టుగ గ్రామ ప్రాదిమిక పఠశాల అబివృద్ధికి సాలిన పుట్టుగ గ్రామ పెద్దలు కొంత అమౌంట్ ఆర్దిక సహాయం అందజేసారు .పాఠశాల ప్రదానోపాద్యాయలు వెంకట లక్ష్మి ఆద్వర్యంలో ఈ అమౌంట్ ను సాలిన రామూర్తి,సాలిన జగ్గారావు, మద్దిల ఆదినారాయణ,మద్దిల దుర్యోదన,సాలిన డిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కొండంత అండ శక్తి యాప్...



**జలుమూరు, జూలై 11, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం చల్లవానిపేట వంశధార డిగ్రీ కళాశాలలో శక్తి టీం ఇన్చార్జ్ ఎస్సై బాలకృష్ణ ఆధ్వర్యంలో శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థినులకు శక్తి యాప్ ఉపయోగాలను వివరిస్తూ, యాప్ మహిళలకు కొండంత అండగా నిలుస్తుందని, ప్రతి మహిళా చరవాణిలో తప్పనిసరిగా శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకోవాలని ఎస్సై సూచించారు. శక్తి టీం సభ్యులు యాప్ ఉపయోగాలను డెమో రూపంలో వివరించారు. విద్యార్థులకు అత్యంత రక్షణ కల్పించే యాప్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తుందని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

### : ఎమ్మెల్యే బగ్గు



**నరసన్నపేట, జూలై 11, మేజర్‌న్యూస్:** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట పట్టణం పరిధిలోని , 12,13 వార్డ్లో ఇంటి –ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం, సంవత్సర కాలంలో చేసిన సంక్షేమ –అభివృద్ధి కార్యక్రమాలు వివరించిన ప్రజలు చెప్పిన సమస్యలను సంబంధిత అధికారులకు చెప్పి పరిష్కరించిన శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి , వీధిలో పలు సమస్యలపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే స్పందించారు. ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని, రానున్న రోజుల్లో అన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకురాలు, సమన్వయ కర్త బగ్గు అర్చన , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగకార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, ఉప సర్పంచ్ కృష్ణ బాబు, బోయిన సతీష్, జామి వైకుంఠరావు, ఉన్న వైకుంఠరావు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కారం

### – ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జూలై 11, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తెస్తే సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. విశాఖ ఏ కాలనీ పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. శ్రీకాకుళం, గార , పట్టణంలోని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో మహిళలు ప్రజల వచ్చి సమస్యలపై వినతలు అందజేశారు.

## మా గ్రామానికి పాఠశాల ఏర్పాటు చేయండి సారు



**కొయ్యూరు, జూలై 11, మేజర్‌న్యూస్:** బూదరాళ్ల పంచాయితీ పరిధిలో పిట్టలపాడు గ్రామంలో నూతనంగా పాఠశాల మంజూరు లేదా ఎన్ ఆర్ ఎస్ టి సి (నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ శుక్రవారం పాడేరు లో జరిగిన మీ కోసం కార్యక్రమంలో పిట్టలపాడు గ్రామ పెద్దలు, పంచాయితీ సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డ్ సభ్యులు సంజీవ్ లతో కలిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవీఎస్ లోకేశ్వరరావు కు వినతిపత్రం ఇచ్చామని సంజీవ్ తెలిపారు. ఈ గ్రామంలో సుమారు 70 కుటుంబాలు, 40 మంది బడి ఈడు పిల్లలు ఉన్నారని, గతంలో పిట్టలపాడు గ్రామానికి కేంద్రం ఉండేదన్నారు. కానీ ఆ కేంద్రాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని పిట్టలపాడు గ్రామస్తులు తెలిపారు. మా పిల్లల యొక్క బావి తరాల భవిష్యత్ ని తీర్చిదిద్దాలని పిల్లలు యొక్క తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మర్రి ఈశ్వరావు,చంటిబాబు, శివరావు,కొర్ర రమణ, జోగిరాజు, సర్పంచి సాగిన ముత్యాలమ్మ, వార్డ్ మెంబెర్ సంజీవ్ లు ప్రభుత్వాన్ని, సంబధిత ప్రభుత్వ శాఖ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.

## గిరిజన విద్యార్థులకు గొడుగులు పంపిణీ



**దేవరాపల్లి, జూలై 11, మేజర్‌న్యూస్:** గిరిజన విద్యార్థులకు శ్రీ సత్య సాయి బాబా వారి అనుగ్రహం తో 217 మంది విద్యార్థులకు అనకాపల్లి జిల్లా సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు కసిరెడ్డి అప్పలనాయుడు చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి దివ్య అనుగ్రహ ఆశీస్సులుతో స్వామివారి 100 వ జన్మదిన వేడుకలలో భాగంగా దేవరాపల్లి మండలంలోని తామరబ్బ, చింతలపూడి గ్రామ పంచాయతీ లలో గల ప్రాధమిక, ప్రాధమికొన్నత పాఠశాలలలో చదువుతున్న బాల, బాలికలుకు పాఠశాలకు వర్షాకాలం లో బడికి రావడానికి సోంపురం 12, కొత్త బొడ్డపాడు 21, తామరబ్బ 44, పల్లప్పుకోడాబు 8, బల్లిపురం 21, సమ్మెద 30, నేరెళ్లపూడి 31, చింతలపూడి 50 మొత్తం 8 పాఠశాలలకు చెందిన 217 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామసేవ సమన్వయకర్త బొడ్డు సుధాకర్ మౌళి, జిల్లా సేవా సహ సమన్వయకర్త కన్నూరు అప్పలనాయుడు, దేవరాపల్లి పూర్వపు మండల ఇంచార్జ్ ఆదిరెడ్డి కన్నబాబు, ఏ.కొత్తపల్లి కి చెందిన యువత సభ్యులు కోరుకొండ పెంటరావు, కొట్టాన రాంబాబు మాస్టారు, 8 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ప్రభుత్వ భూములు కబ్జా

- ప్రహరీ తొలగించలేదు గాని బోర్డు పెట్టారు.
- ప్రభుత్వ భూములకు చక్రం తిప్పుతున్న వీఆర్వో దొర - గంగరాజు
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న రెవిన్యూ అధికారులు



జీవీఎంసీ, 13వ వార్డు దారపాలెం లో భూ కబ్జాదారులు ప్రభుత్వ భూముల పై కన్నేసి రెవిన్యూ అధికారులను తమ గుప్పిట్లో పెట్టుకుని ఆడిందే ఆటగా పాడిందే పాటగా ఆడిస్తున్నారు. జోన్- 2 పరిధి లో దారపాలెం ( 22A) లో సర్వే నంబర్ 15/12 లో ఉన్న సుమారు 400 గజాల స్థలాన్ని వీఆర్వోలు దొర, గంగరాజు చుట్టూ ప్రహరీ గోడ కు సహకరించినందుకు పెద్ద మొత్తంలో మూడుపులు అందినట్లు సమాచారం. కొన్ని పత్రికలో వచ్చిన కథనాలకు ఎమ్మార్వో స్పందించి కోట్ల విలువైన స్థలంలో ప్రభుత్వ బోర్డును పెట్టించారు. కానీ ఆ స్థలానికి విఆర్వోలు కు ముడుపులు బాగా అందడంతో చుట్టూ ప్రహరి గోడ తొలగించకుండా నామకరణానికి బోర్డులు తగిలించారు. కబ్జాదారులకు కొద్ది రోజులు పోయిన తర్వాత బోర్డును మీరే తొలగించుకొని నిర్మాణాలు చేపట్టుకోండని ఉచిత సలహాలు ఇచ్చినట్లు సమాచారం. అయితే కబ్జాదారులు బోర్డును తొలగించి తొందర్లోనే నిర్మాణాలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారని దీనిపై ఎమ్మార్వో పాల్ కిరణ్ స్పందించి చుట్టూ ఉన్న గోడలు తొలగించి, కబ్జాదారుల నుండి కోట్ల విలువైన భూమిని కాపాడుతారని స్థానికులు కోరారు. విఆర్వో గంగరాజు వివరణ కోరగా ఎమ్మార్వో ఆ స్థలంలో బోర్డు వెయ్యమనగానే వేశామని చుట్టూ ప్రహరీ గోడలు తొలగించమంటే తొలగిస్తామని చెప్పారు.

## సచివాలయ సిబ్బందికి వీడ్కోలు పలికిన డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్



**అక్కయ్యపాలెం, జూలై 11, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 46వ వార్డు లో ప్రజలకు ఎన్నో సేవలు అందించి వేరే ప్రాంతాలకు ఉద్యోగ రీత్యా బదిలీ పై వెళ్తున్న 27 సచివాలయ సిబ్బందిని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఘనంగా సన్మానించి, మెమంటో లు బహుకరించి వీడ్కోలు పలికారు. శుక్రవారం జీవీఎంసీ 46,వ వార్డు లో జరిగిన కార్యక్రమంలో బదిలీ పై వెళున్న సచివాలయం సిబ్బంది కి కటుమూరిసతీష్ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కటుమూరి సతీష్ మాట్లాడుతూ 46వ వార్డు ప్రజలకి అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజల కోసం సేవలందించే సచివాలయ సిబ్బంది బదిలీపై మరో చోటికి వెళ్లడంతో బాధాకరంగా ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 46వ వార్డులో నిత్యం ప్రజలకు సేవలు అందించే సచివాలయ సిబ్బంది బదిలీ కావడంతో స్థానికులు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. తమలో ఒకరిగా కలిసిపోయి కష్ట సుఖాల్లో పాలుపంచుకున్న సచివాలయ ఉద్యోగులు మరో ప్రాంతానికి బదిలీ కావడం విచారకరమని, అయితే ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా బధిలీ లు తప్పు అని, ఈ సందర్భంగా జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ తెలిపారు. మీరు ఎక్కడున్నా ప్రజకి అందుబాటులో ఉండాలని ఆయన సచివాలయ ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ నెంబర్ సేనాపతి అప్పారావు, బి గోవిందరాజు, కె చిన్నా పాల్గొన్నారు

## విద్యార్థులకు దూరమవుతున్న సేంద్రియ వ్యవసాయ విద్య



**చింతపల్లి, జూలై 11, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలనిచ్చే వ్యవసాయ డిప్లమో కోర్సులు నేడు ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు దూరం కానుంది. అల్లూరి జిల్లా చింతపల్లిలో నిర్వహించ బడుతున్న సేంద్రియ వ్యవసా య పాలిటెక్నిక్ కళాశాలను ఈ ఏడాది (2025- 2026 విద్యా సంవత్సరము) నుంచి మూసివేత దిశగా ఉత్తర్వులు జారీ అయిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ మేరకు త్వరగా స్థిరపడాలను కునే విద్యార్థులకు వ్యవసాయ రంగం అనుకూలంగా ఉంటుం ది. ఈ క్రమంలో ఈ ప్రాంత పరిస్థితుల దృష్ట్యా విద్యార్థుల సౌకర్యార్థం 2011లో ప్రారంభించిన సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల నేడు మూసి వేత దిశగా అడుగులు పడడంతో ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక సేంద్రియ వ్యవసాయ విద్య విద్య దూరమవుతోంది ఎంతోమంది విద్యార్థులను వ్యవసాయ రంగంలో నిలదొక్కుకునేం దుకు ఉన్నతమైన అవకా శాలు అందించే, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఉన్న తాది కారుల ఆలోచన తో ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్య అందని ద్రాక్షగా మిగిలింది. వ్యవసాయ రంగంలో తొందరగా స్థిరపడాల నుకునే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న వ్యవ సాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యకు ఏజెన్సీ ప్రాంత విద్యా ర్థులకు మరింత దూరం కాబోతోంది. మైదాన ప్రాంతాల కు వెళ్లి ,విద్యను అభ్య సించేం త ఆర్థిక పరిస్థితులను దృష్టి లో ఉంచుకొని ఏజెన్సీ ప్రాంతానికి అనుకూలంగా, వ్యవసాయ పరంగా ఉన్న సాంకేతిక సేంద్రియ వ్యవ సాయ విద్య చింతపల్లి ప్రాంతం లో ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతీయులు ఆనందం వ్యక్తం చేశారు. దీంతో సుమారు 14 సంవత్సరంల తర్వాత దీనిని మూసివేసే దిశగా అధికారులు ఆలోచన ఉండడంతో ఈ ప్రాంత విద్యార్థులకు వ్యవ సాయ విద్యా మరింత దూరం కానుంది. సేంద్రీయ వ్యవసాయ కళాశాల ఉపయోగాల గురించి సంక్షిప్తంగా పరిశీలించి నట్లయితే: సేంద్రీయ వ్యవసాయ కళాశాలలు, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి ఆహార ఉత్పత్తిని మెరుగు పరచడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి మరియు ఆరోగ్యకరమైన ఆహారం అందించడానికి శిక్షణ ఇస్తాయి.

**సేంద్రీయ వ్యవసాయ కళాశాల ఉపయోగాలు:**

**రైతులకు శిక్షణ:**

సేంద్రీయ వ్యవసాయ కళాశాలలు, రైతులు సేంద్రీయ పద్ధతులను ఉపయోగించి పంటలను ఎలా పండించాలో నేర్పుతాయి. ఇందులో కంపోస్ట్ ఎరువు, పంట మార్పిడి, సహజ పురుగుమందులు మరియు ఇతర సేంద్రీయ పద్ధతులను ఉపయోగించడం నేర్చుకుంటారు.

**ఆరోగ్యకరమైన ఆహారం:**

సేంద్రీయ వ్యవసాయం, రసాయన ఎరువులు మరియు పురుగుమందులు ఉపయోగించకుండా ఆహారాన్ని ఉత్పత్తి చేస్తుంది, కాబట్టి ఇది ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తుంది. పర్యావరణ పరిరక్షణ సేంద్రీయ వ్యవసాయం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది మరియు జీవవైవిధ్యాన్ని పెంచుతుంది, ఇది పర్యావరణానికి మంచిది. ఆర్థిక ప్రయోజనాలు: సేంద్రీయ వ్యవసాయం ద్వారా, రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు చేస్తుంది.

**పరిశోధన మరియు అభివృద్ధి:** సేంద్రీయ వ్యవసాయ కళాశాలలు, సేంద్రీయ వ్యవసాయంలో పరిశోధన మరియు అభివృద్ధిని ప్రోత్సహిస్తాయి, తద్వారా కొత్త పద్ధతులు మరియు సాంకేతికతలను కనుగొనవచ్చు.

ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు ఏజెన్సీ ప్రాంత పరిస్థితులు పై దృష్టి సారించి యధావిధిగా కొనసాగించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు..

# 8 మంది అనాథ పిల్లలకు వెంటనే ఆధార్ కార్డులు

## - న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు



**శ్రీకాకుళం, జూలై 11, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఆధార్ కార్డులు లేని ఎనిమిది మంది అనాథ పిల్లలను గుర్తించామని, వారికి వెంటనే ఆధార్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు వెల్లడించారు. ఈ మేరకు ఆయన స్థానిక అధికారులతో ఒక సమావేశం నిర్వహించి, వారికి అవసరమైన సహకారం అందించాలని కోరారు.జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, ఆధార్ లేని నిరాశ్రయులైన పిల్లల కోసం జిల్లాలో ఒక ప్రత్యేక సర్వే చేపట్టారు. ఈ సర్వే ప్రధాన లక్ష్యం అనాథ పిల్లలకు చట్టపరమైన గుర్తింపు కల్పించి, వారిని ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానించడమే. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల వారికి విద్య, వైద్యం, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు అందడం లేదని హరిబాబు పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా మార్గదర్శకత్వంలో జరిగిన ఈ సమావేశంలో శ్రీకాకుళం తహసీల్దార్ ఎస్. గణపతి రావు, జిల్లా ఆసుపత్రి జాయింట్ డైరెక్టర్ బి. రాజశేఖర్ రెడ్డి, వన్‌స్టాప్ సెంటర్, మున్సిపాలిటీ అధికారులు, ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. తహసీల్దార్, జాయింట్ డైరెక్టర్, మున్సిపాలిటీ అధికారుల సహకారంతో ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హరిబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జి. ఇందిరా ప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 14న మెగా జాబ్ మేళా



**శ్రీకాకుళం, జూలై 11, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు శాసనసభ్యులు గొండు శంకర్ ప్రకటించారు. ఈ నెల 14న  ఉదయం 9 గంటల నుండి స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. సుమారు 10 కంపెనీలు పాల్గొంటున్న ఈ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే వివరించారు. 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల, ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ., డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసీ ఉత్తీర్ణులైన యువతీ, యువకులు ఈ జాబ్ మేళాకు అర్హులని ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తప్పనిసరిగా %ఋఱజూబఅఋఎ.ఖజూ.స్త్రశీఱ.ఱఅ% వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని, రిఫరెన్స్ నంబర్‌తో పాటు రావాలని సూచించారు. అభ్యర్థులు తమ రెస్యూమే, ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్, జిరాక్స్ కాపీలు, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో తీసుకుని రావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు ం91 9704960160 లేదా ం91 9550967353 నంబర్‌లకు సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్



**రణస్థలం, జూలై 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లాలోని వివిధ ప్రభుత్వ సంస్థల (కార్పొరేషన్లు) కార్యకలాపాలపై సమీక్ష సమావేశం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్  కూన రవికుమార్  అధ్యక్షత వహించారు. ఈ సమీక్ష సమావేశానికి కమిటీ సభ్యులుగా ఎచ్చెర్ల శాసనసభ్యులు  నడుకుదిటి ఈశ్వరరావు ( ఎన్ ఈ ఆర్ )  హాజరై, వివిధ కార్పొరేషన్ల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవల స్థాయి, మరియు కార్యనిర్వహణ నాణ్యతపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ప్రభుత్వ నిధుల వినియోగం, పబ్లిక్ అండర్‌టేకింగ్స్ నిర్వహణలో పారదర్శకత పెంచే విధానాలపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు సమగ్ర నివేదికలు సమర్పించగా, సభ్యులు వాటిపై సమీక్ష జరిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అవసరమైన చర్యలపై సూత్రప్రాయంగా నిర్ణయాలు తీసుకున్నారు.

## మెగా వైద్య శిబిరానికి

# రక్తదానానికి అనూహ్యస్పందన



**సారవకోట, జూలై 11, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో చీడిపూడి గ్రామం శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం వద్ద మార్వెల్ ఎకో సొల్యూషన్స్ సన్ ఫార్మా మరియు రాంకీ సంస్థలు సంయుక్తంగా శు క్రవారంనిర్వహించినటువంటి మెగా వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరానికి 423 మంది రోగులు వచ్చి ఈ మెగా వైద్య శిబిరంలో పాల్గొన్నారు రాగోలు జేమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బంది వచ్చివైద్య సేవలు అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొని రక్తదానం చేసే ప్రాణదాతలు కండి అని యువతకు పిలుపునిచ్చారు ఈ యూత్ కమిటీ సభ్యులకు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేసే గుర్తింపు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూర్మినాయుడు టిడిపి మండల అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసు నాయుడు నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బలగ ప్రవీణ్ కుమార్ బుడితి సర్పంచ్ పొన్నా నశంకర్రావుసారవకోట మండల స్థాయి జనసేన నాయకులు తంగి చలపతిరావు స్థానిక టిడిపి నాయకులు నిక్కు జనార్దన్ రావు గొల్లంగిమోహన్రావు కింజరాపు రామారావు పంగ ఉదయ్ కుమార్ అలుదు కళ్యాణం జగన్నాథం పొన్నాన చంద్రశేఖర్ చిట్టి సంతోష్ కుమార్ రావు వరుడు రామ శేఖర రావు చీడిపూడి సంఘ యూత్ సభ్యులు పాల్గొని దాదాపు 500 మంది పైబడి భోజన సౌకర్యాలు రోగులకు ఇతరులకు పంపిణీ చేశారు

## గర్భిణి బాధిత కుటుంబాలను పరామర్శించిన

# ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**సారవకోట, జూలై 11, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం ,బుడితి సామాజిక ఆసుపత్రిలో ఇటీవల మృతి చెందిన గర్భిణి బాధిత కుటుంబాలను వారి స్వగృహంకు వెళ్ళి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గారు పరామర్శించి ,ఓదార్చారు. అనంతరం స్థానిక ఆసుపత్రికి చేరుకుని ఆయన ఇద్దరూ గర్భిణీలు మృతి చెందిన ఘటనపై స్థానిక వైద్య అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వము నుండి కృషి చేస్తానని తెలిపారు. ఆయనతోపాటు సమన్వయకర్త అర్చన బగ్గు గారు , ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా ఇప్పిలి వేణు మాస్టర్ ఘన సన్మానం



జలుమూరు, జూలై 11, మేజర్‌న్యూస్: మండలంలోని కేవీఎన్ జెహెచ్ స్కూలులో ఇప్పిలి వేణుగోపాలరావు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. గురు పౌర్ణమి సందర్భముగా వేణు మాస్టారు దంపతులకు ఘనముగా పదవీ విరమణ పొందిన అధ్యాపకులు సన్మానం చేశారు. విద్యావేత్తగా, విద్యా తత్పరుడుగా, ఆధ్యాత్మిక వ్యక్తిత్వముగా ఉన్న వ్యక్తిగా ఆయనను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఆర్ ఎం పి గుర్తింపుకు కమిటీ వేయడంపై హర్షం

**:సత్తారు రాజశేఖర్**



టెక్కలి, జూలై 11, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక వైద్యం అందిస్తున్న ఆర్ ఎం పి,పి ఎం పి కమ్యూనిటీ పారామెడిక్స్ గా పిలవబడుచున్న గ్రామీణ వైద్యుల గుర్తింపు కొరకు కమిటీ వేయడం సంతోషం అని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తారు రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం డా వై ఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గావున్న సమయంలో ఒక కమిటీ వేసి జి ఓ నెంబర్ 429 ఇచ్చి కమ్యూనిటీ పారామెడిక్స్ గా నామకారణం చేసి 1000గంటలు జిల్లా కేంద్ర ఆసుపత్రి లో ట్రైనింగ్ ఇచ్చారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం తరువాత వచ్చిన ముఖ్యమంత్రి రోశయ్య, కిరణ్ కుమార్ ఆ జి ఓ ను బుట్ట దాకలు చేశారు. తరువాత టీడీపీ ప్రభుత్వం వచ్చి జీవో 456ఇచ్చినప్పటికీ కార్యరూపం దాల్చలేదు ఇప్పుడు కూటమి ప్రభుత్వం గ్రామీణ వైద్యులు గుర్తింపు కొరకు ఒక కమిటీ వేయడం మంచి నిర్ణయం అని దశాబ్దాల కాలం నుంచి వేచి చూస్తున్న గ్రామీణ వైద్యుల కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.హర్షం చేసిన వారిలో అధ్యక్షులు తర్లా భాస్కరరావు, టి యాదవురావు, ఆర్ ఎల్ రాజు, ఎస్ ఎం ప్రసాద్, గుప్త, రమేష్ మల్లికార్జునరావు, సింహాచలం, చిరంజీవి, వి పి పండా, మూర్తి రాము, నాయుడు గుడియా ప్రసాద్, చిరంజీవి, హర్షం వ్యక్తం చేశారు.

## దళితులకు వైసీపీ పార్టీ పదవుల్లో సముచిత స్థానం



కోటబొమ్మాళి, జూలై 11, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటబొమ్మాళి మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు పదవుల్లో మండలానికి చెందిన పలువురు దళితులకు సముచిత స్థానం కల్పించారు. ఈ మేరకు మండలం మండల ఎస్సీ విభాగం అధ్యక్షుడుగా కన్నేవలస మాజీ సర్పంచ్ కాళ్ల గణపతిను, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడుగా జీయన్నపేట మాజీ సర్పంచ్ ప్రతినిధి పొన్నాడ మోహనరావును నియమించారు. పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి గురువారం నియామక ఉత్తర్వులు అందడంతో ఈ పదవులు కట్టబెట్టిన పార్టీ అధ్యక్షుడు వైఎస్. జగన్మోహన్‌రెడ్డికి, జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణదాస్‌కు, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ పేరాడ తిలక్‌కు, మండల పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజుకు వీరు ఇరువురు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండలానికి చెందిన పలువురు దళిత నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

సారవకోట, జూలై, 11, మేజర్‌న్యూస్: సారవకోట మండలం చీడిపూడి అవలింగి బుడితి గ్రామాల వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం వద్ద రామ్ కి మరియు జన్ ఫార్మా ఫార్మా కంపెనీలు భాగస్వామ్యంతో చీడిపూడి బద్రి అలుదు గ్రామాల యూత్ సభ్యులు వరుదు శేఖర్ సంతోష్ నరసింహ అధ్యక్షతన మెగా వైద్య శిబిరం మరియు రక్తదానం శిబిరం శుక్రవారం ఏర్పాటు చేయగా 420 మంది రోగులు కు వైద్య సేవలు రాగోలు జేమ్స్ ఆసుపత్రి బృందం వచ్చే వైద్య సేవలు అందించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్యే కుమార్తె బగ్గు అర్చన ఎంపీపీ కుర్మినాయుడు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కె వెంకటరమణ టిడిపి నాయకులు జనార్దన జనసేన పార్టీ నాయకులు తంగి చలపతిరావు ఓటమి నాయకులు యూత్ సభ్యులు పాల్గొన్నారు


## అన్నదాత సుఖీభవ పథకం వర్తించే విధంగా చర్య చేసుకుంటా

**: అగ్రికల్చర్ ఏవో**



టెక్కలి, జూలై 11, మేజర్‌న్యూస్: అన్నదాత సుఖీభవ పంటల పెట్టుబడి సాయం గిరిజనులకు సంబంధించి డిబి పట్టా మరియు ఆర్ ఓ ఎఫ్ పట్టాలపై టెక్కలి ఆర్డిఓ కి గిరిజనులు మరియు బీజేపీ నాయకులు కలిసి తెలియజేసిన సమస్య పైన టెక్కలి అగ్రికల్చర్ ఆఫీసర్ శుక్రవారం కార్యాలయం కి ఫిర్యాదుదారులను పిలిపించి. సమస్యను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి తెలియజేసి వీటిపైన వారితో చర్చించి ఐటిడిఏ పిఓ దృష్టికి తీసుకెళ్తామని వారితో మాట్లాడి పంచాయతీకి సంబంధించినటువంటి ఎంతమంది వ్యక్తులు అయితే అర్హులైనప్పటికీ వారికి అన్నదాత సుఖీభవ పోర్టల్ లో నమోదు కాలేదో వారందరికీ అన్నదాత సుఖీభవ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు జన్ని పరమేశ్వరరావు, బీజేపీ టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ,మండల ప్రధాన కార్యదర్శి శాసనపురి శ్రీను మరియు కుమారి పాల్గొన్నారు.

## 40000లు విలువ గల కుళాయిలు చోరీ



కోటబొమ్మాళి, జూలై 11, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సుమారు రూ. 40000లు విలువచేసే జాగ్వర్ కంపెనీకి చెందిన 20 కుళాయిలు (ట్యాప్ లు) గురువారం రాత్రి చోరీకి గురైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోవిందరావు తెలిపారు. ఇటీవలే ప్రారంభమైన నూతన మరుగుదొడ్డిలో గల కుళాయిలు శుక్రవారం ఉదయానికి తలుపుల తెరిచి ఉండటంతో, ఆయాలు లోపలికి వెళ్లి చూస్తే కుళాయిలు లేవని తెలిపినట్లు గోవిందరావు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## మత్తు పదార్థాలు వద్దు చదువే ముద్దు

**నవ సమాజ స్థాపన - విద్య ద్వారానే సాధ్యం - మెగా పేరెంట్స్, టీచర్స్ దే ఆత్మీయ సమావేశంలో ఎస్ ఐ వెంకటేశ్వర రావు**



చింతపల్లి, జూలై 11, మేజర్‌న్యూస్: నవ సమాజ స్థాపన విద్య ద్వారానే సాధ్యం అని చింతపల్లి ఎస్ ఐ వెంకటేశ్వర రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మెగా పేరెంట్స్, టీచర్స్ దే ఆత్మీయ సమావేశంలో స్థానిక ఏ పీ గురుకుల ఆశ్రమ వసతి గృహ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నవ సమాజం సాకారం కావాలంటే విద్య ద్వారానే అది సాధ్యం అన్నా రు. విద్యార్థి దశలో ఉన్న యువత, మాదక ద్రవ్యాలు జోలికి పోకుండా, విద్య పైనే దృష్టి సారిస్తే యువత కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంద న్నారు. చట్టాలపై అవగాహన పెంచుకుని మంచి లక్ష్యాలను ఎంచుకొని విద్యను అభ్యసించాలన్నారు. ప్రణాళికా బద్ధం గా విద్యను అభ్యసిస్తూ ఎంచు కున్న రంగంలో మంచిగా రాణించేందుకు కృషి చేయా లని, మత్తు పదార్థాలు వద్దు.. చదువే ముద్దు అని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కళాశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ రఫీ మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు, అధ్యాపకులు పడుతున్న శ్రమను విద్యార్థులు అర్థం చేసుకోవాలన్నారు. ఆర్థిక స్థితి అంతంత మాత్రంగా ఉన్న వారు సైతం తమ పిల్లలను మంచిగా చదివించాలని తపన పడుతున్నా రన్నారు. ఈ క్రమంలో రుణ గ్రస్తులుగా మారి పిల్లలను చదివించుకునే తల్లిదండ్రులు ఎంతోమంది ఉన్నారన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల శ్రమను దృష్టిలో ఉంచుకుని మంచి లక్ష్యాలను ఎంచుకొని విద్యలో రాణించా లని సూచించారు. తమ కళాశాలలో విద్యను అభ్యసిం చిన విద్యా కమిటీ చైర్మన్ షేక్ రఫీ తనయుడు షేక్ నజీర్ భాషా 914 మార్కులతో ఉత్తీర్ణత సాధించడమే గాక షైనింగ్ స్టార్ గా అవార్డు అందుకుని కళాశాలకు కీర్తిని తీసుకు వచ్చాడన్నారు. అటువంటి విద్యార్థిని స్ఫూర్తి గా తీసుకుని విద్యార్థు లంతా ఎంచుకున్న లక్ష్యాల సాధనకు శ్రమించాలని ఆయన సూచిం చారు.

## ప్రేమ, పట్టుదల, బాధ్యతల నడుమసాగే అందమైన ప్రేమకథ జయం, సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 8 గంటలకు.. జీ తెలుగులో!




విశాఖపట్నం, జూలై 11, మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎల్లప్పుడూ వినోదం పంచే ఛానల్ జీ తెలుగు. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు సరికొత్త సీరియల్ 'జయం' తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేమ, మోసం, పట్టుదల, బాధ్యతల నడుమ సాగే సరికొత్త ప్రేమ కథతో రూపొందుతున్న సీరియల్ జయం. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటూ ఎలా ముందుకు సాగాలో తెలిపే స్ఫూర్తివంతమైన కథతో ఈ సీరియల్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆకట్టుకునే కథతో రానున్న జయం, జూలై 14న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 8 గంటలకు, మీ జీ తెలుగులో!జయం సీరియల్ కథ మాజీ బాక్సర్ రుద్రప్రతాప్(శ్రీరామ్ వెంకట్), పేదింటి అమ్మాయి గంగావతి(వర్షిణి) జీవితాల చుట్టూ తిరుగుతుంది. రుద్ర తన సోదరుడి మరణం, చెరగని గాయాలతో కూడిన గతంతో సతమతమవుతుండగా, పేదరికం, తల్లి అనారోగ్యం, తండ్రి బాధ్యతారాహిత్యంతో గంగ జీవితం దినదిన గండంగా సాగుతుంది. వీరిద్దరూ ఎలా కలుస్తారు? వారి మధ్య ప్రేమ చిగురిస్తుందా? గతాన్ని అధిగమించి ముందుకు వెళ్లగలరా? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే జీ తెలుగులో సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 8 గంటలకు ప్రసారమయ్యే జయం సీరియల్ తప్పకుండా చూడాల్సిందే. ప్రముఖ నటుడు శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ, "జయం ఒక ప్రత్యేకమైన కథ, ఇది ఇప్పటివరకు నేను పోషించిన పాత్రలకు భిన్నమైనది. బాక్సింగ్ కోచ్‌గా రుద్ర పాత్రలో నటించడం నాకు సవాలుగా, అదే సమయంలో ఉత్సాహంగా అనిపించింది. మా నటీనటులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారు. ప్రేక్షకులు ఈ ధారావాహికను తప్పకుండా ఆదరిస్తారని ఆశిస్తున్నాం," అన్నారు. జయం సీరియల్ జూలై 14 నుంచి ప్రతి సోమవారం నుంచి శనివారం రాత్రి 8 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. ఈ సీరియల్ ప్రారంభంతో ఇతర ధారావాహికల ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయి. జూలై 14 నుంచి, చామంతి రాత్రి 8:30 గంటలకు, జగద్ధాత్రి రాత్రి 9 గంటలకు ప్రసారమవుతాయి. దయచేసి జీ తెలుగు ప్రేక్షకులు గమనించగలరు.

## పెద్దేరురిజర్వాయర్ మరమ్మతులుకు ప్రభుత్వం 84 కోట్లు నిధులు మంజూరు



**వి మాడుగుల, జూలై 11, మేజర్‌న్యూస్:** ఈరోజు మాడుగుల మండలంలో పంచాయతి అతిథి గృహంలో పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దేరు ఆనుకున్న రిజర్వేర్ల అన్నింటికీ 84 కోట్లు నిధులు మంజూరు అయినట్టుగా చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు తెలిపారు ఈ నిధులు సైడ్ వాల్స్ కు సిసి రోడ్లకు రిజర్వాయర్ మరమ్మత్తులుకు ఉపయోగిస్తున్నట్లు గా ఆయన తెలియజేశారు నిధులు మంజూరుకు కృషి చేసిన శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కు చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ రాజుకు ఎంపీ సీఎం రమేష్ కు ఇరిగేషన్ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు కు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు మరియు మాజీ ఎంపీపీ మార్కెటింగ్ చైర్మన్ పుప్పాల అప్పలరాజు టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు వమ్మలి మాజీ సర్పంచ్ సన్యాసిరావు క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ కాశి బాబు రంజిత్ గాదిరాయి సర్పంచ్ జగన్నాథ రావు వమ్మలి సర్పంచ్ నాయుడు కూటమి నాయకులు తదితరులు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక బద్ధంగా జరగాలి



**జలుమూరు, జూలై 11, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక బద్ధంగా జరగాలని ఎంపీడీవో కే అప్పలనాయుడు పేర్కొన్నారు. పంచాయతీ పురోగతిపై 2023-2024 సంవత్సరమునకు ఒక్కరోజు శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎంఈఓ బమ్మిడి మాధవరావు, హౌసింగ్ ఏఈ ప్రసాదరావు, సచివాలయ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంఎస్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలోని న్యూరాలజిస్ట్‌కు "ఫెలో అఫ్ ది అమెరికన్ అకాడమీ అఫ్ న్యూరోలజి" సత్కారం

**విశాఖపట్నం, జూలై 11, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలోని ప్రముఖ న్యూరాలజిస్టులలో ఒకరు మరియు స్ట్రోక్ మేనేజ్‌మెంట్‌లో నిపుణుడైన డాక్టర్ రాజేష్ వెంకట్ ఇందాల ప్రతిష్టాత్మకమైన ాఅమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ (ఏ ఏ ఎన్) యొక్క ప్రతిష్టాత్మక ఫెలోషిప్‌తో సత్కరింపబడ్డారు. విశాఖలోని అపోలో హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ గా ఆయన పనిచేస్తున్నారు. ఈ విశిష్ట గుర్తింపును ప్రపంచవ్యాప్తంగా న్యూరాలజీ రంగంలో అసాధారణ కృషి చేసిన అతి కొద్దిమంది న్యూరాలజిస్టులకు మాత్రమే అందజేస్తారు. డాక్టర్ రాజేష్ వెంకట్ గారు ఈ ప్రాంతంలోనే ప్రతిష్టాత్మక ఫెలోషిప్‌ను పొందిన అతి పిన్న వయస్కుడైన న్యూరాలజిస్ట్ కావడం గమనార్హం. అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ గుర్తింపు పొందడం పట్ల డాక్టర్ రాజేష్ వెంకట్ ఇందాల మాట్లాడుతూ "ఈ ఫెలోషిప్ ఎన్నో సంవత్సరాల అభ్యాసం, సహకారం మరియు రోగి సంరక్షణకు ప్రతిబింబం అన్నారు. ఇది న్యూరోలజి విభాగం పట్ల నాకున్న అంకితభావము తెలియపరుస్తూ మరియు ఆ విభాగ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలను అందజేయుటలో నేను ఎల్లప్పుడూ ముందు ఉంటానని పునరుద్ఘాటించారు".అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ సభ్యులు ఈ స్పెషాలిటీలో అత్యున్నత ప్రమాణాల సాధనకు ప్రాతినిధ్యం వహిస్తారు.



# సౌకర్యాలున్న పాలిటెక్నిక్ కళాశాలను మూసివేయడం బాధాకరం




**చింతపల్లి, జూలై 11, మేజర్‌న్యూస్:** చింతపల్లి కేంద్రంగా స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద గడచిన 14 ఏళ్లుగా నిర్వహించబడు తున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఈ ఏడాది (2025- 2026 విద్యా సంవత్సరం) నుంచి మూసి వేయడం చాలా బాధాకరమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి కేంద్రంగా నిర్వహించబడుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలి టెక్నిక్ కళాశాలను ఈ ఏడాది 2025- 2026 విద్యా సంవత్స రం నుంచి మూసి వేస్తూ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉన్నతాధి కారులు నుంచి సంబంధిత యాజమాన్యాలకు ఉత్తర్వులు జారీ అయిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు మండల కేంద్రమైన చింతపల్లి లో ఉన్న సేంద్రీయ వ్యవసాయ పాలి టెక్నిక్ కళాశాలను శుక్ర వారం సందర్శించారు. ఈ మేరకు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆళ్ల అప్పల స్వామి తో ఆయన సమావేశ మయ్యారు. కళాశాల మూసి వేతకు గల కారణాలను కళాశాల యాజమాన్యం నుంచి అడిగి తెలుసుకు న్నారు.అనంతరం కళాశాల లోని సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల తరగతి గదులను ఆయన పరిశీలిం చారు.ఇందులో భాగంగా విద్యార్థులు రూపొందించిన కళాశాల నమూనాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించి కళాశాలలో ఉన్నటువంటి ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలిం చారు. అనంతరం విద్యార్థుల తో ఆయన మాట్లాడారు కళాశాలలో విద్య నభ్యసించు తున్న విద్యార్థుల వివరాలను ఒక్కొక్కరి నుండి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ లోని వివిధ ప్రాంతాల తో పాటు మైదాన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు అలాగే కడప ప్రాంతానికి చెందిన విద్యార్థులు కూడా ఈ కళాశాలలో చదువుతున్నట్లు విద్యార్థులు ఆయనకు వివరించారు. అదేవిధంగా విద్యార్థులు చదువుతున్న వ్యవసాయ డిప్లమో కోర్సులకు సంబంధించిన ఉపయోగాల ను విద్యార్థుల నుంచి ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సంబంధించిన వసతి గృహాలను(హాస్టల్) కూడా ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరుల తోమాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతం వ్యవసాయ రంగానికి అనుకూలంగా ఉందని గుర్తించిన మీదటనే చింతపల్లి లో సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను తాను ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవ సాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధి కారులు వివిధ కారణాలను చూపిస్తూ, సేంద్రీయ వ్యవసా య పాలిటెక్నిక్ కళాశాలను మూసివేయడం చాలా బాధా కరమని అన్నారు. ఇదిలా ఉండగా పాలిటెక్నిక్ కళాశాల నిర్వహణకు సంబంధించి అన్ని రకాలుగా సౌకర్యాలు చింతపల్లి లో ఉన్నాయన్నారు. ఈ మేరకు గిరిజన ప్రాంత పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించి, మూసివేత ఉత్తర్వులను ఉపసంహరిం చుకోవడమే కాకుండా యధావిధిగా వ్యవసాయ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ జరిగేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేనిచో ఈ ప్రాంత అభివృద్ధిని కోరుకునే వారితో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి వెనుకాడబో మన్నారు. ఈ కార్యక్రమం మాజీ ఎం పి పి ఉల్లి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ కూడా చిన్నబ్బాయి తో పాటు దేపూరి గిరి తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## గంజాయిపై ప్రత్యేక నిఘా:సిఐ హిమగిరి



**అరకులోయ, జూలై 11, మేజర్‌న్యూస్:** గంజాయిపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించినట్టు అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి తెలిపారు.గంజాయి అక్రమ రవాణాను నియంత్రించడంలో భాగంగా విశాఖ-కిరండోలు,కిరండోలు- విశాఖ ప్యాసింజర్ రైళ్ళలో పోలీసులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గంజాయి మహమ్మారిని కూకటి వేళ్ళతో పికిలించేందుకు ప్రత్యేక నిఘా పెట్టామన్నారు.పాసింజర్ రైళ్లలో అంతర్ రాష్ట్రం ఒడిశా నుంచి గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్టు సమాచారం ఉన్న నేపథ్యంలో తరచూ తనిఖీలు చేపడుతున్నట్టు ఆయన చెప్పారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు పోలీసు జాగిలాలతో సోదాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.గంజాయి అక్రమ రవాణాదారులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న కారణంగా అక్రమ రవాణాను కట్టడి చేసేందుకు పోలీసు యంత్రాంగం బృహత్తర ప్రణాళికను రూపొందించి ఆ దిశగా అడుగులు వేస్తున్నట్టు ఆయన వివరించారు. గంజాయి సాగు,రవాణా జోలికి వెళ్లి జైలు పాలు కావద్దని స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి. గోపాలరావు,ఎఎస్ఐ,ప్రత్యేక పోలీసులు పాల్గొన్నారు.

## కురిడి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు



**డుంబ్రిగుడ, జూలై 11, మేజర్‌న్యూస్:** కురిడి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిందని కిల్లో గుడ వైద్య అధికారి నజీబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ జాతీయ స్థాయిలో 84 శాతం గుర్తింపు వచ్చిందన్నారు. గతనెల జాతీయ నాణ్యత అంచనా ప్రమాణాల(ఎన్క్యూఏస్) బృందం శరత్నగర్లోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో సందర్శించి సిబ్బంది విధి నిర్వాహణ, పరిసరాల శుభ్రత, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశు సంరక్షణపై క్షుణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. జాతీయ స్థాయి గుర్తింపుపై సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. వైద్యాధికారి కుమార్స్వ, సూపర్వైజర్లు పుష్ప, జానకి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో జనాభా దినోత్సవ వేడుకలు




**అరకులోయ, జూలై 11, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు సారథ్యంలో, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ ఆధ్వర్యంలో అధ్యాపకులు,విద్యార్థినులు ఈ వేడుకలు జరుపుకున్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలో సదస్సు ఏర్పాటు చేసి డిగ్రీ చదువుతున్న విద్యార్థినీలకు జనాభా కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల విద్యార్థినీలకు హెల్త్ అండ్ హైజిన్,కామాఖ్య ఆర్గనైజేషన్,కోకరో వంటి కంపెనీలు ఉచితంగా సరపర చేసిన శానిటేషన్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ లక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ సిహెచ్.రక్షిత,పలువురు అధ్యాపకులు,పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.